
Regd No N. 45 M 3813

ఒక అణా

బాల్యవివాహ నిషేధశాసనం

ఇటలీ సేనల ప్రదేశంలో బ్రిటిషుపోరాటము



ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమ సం॥ మార్గశిర బ॥ ౫ (౧౬-౩-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౬౩

బ్రిటిషుసేనలు ఇటాలియ ప్రదేశంలో పోరాడుట

అల్బేనియాలో గ్రీకుసేనలకు ఇటాలీయసేనలతో జరుగుచున్న యుద్ధమునుగురించి డిసంబరు ౧౨ వ తేదినుండి ౧౫ వ తేదివరకు వచ్చినవార్తలలో సామాన్యముగా గమనించదగినలక్షణమేమనగా అయదారోజులుగా మంచుఎక్కువపడుచున్నందువల్ల గ్రీకుసేనలు అంతకుపూర్వము ఎంతవేగముగా ముందుకునడచిపోవుచుండెనో అంతవేగముతో ముందుకునడవజాలకపోయెనుకాని అందువల్ల ఇటాలీయులకు కలిగినఅనుకూలత ఏమిగానిలేదు ఎందువల్లననగా వేగముగాకాకున్నను నెమ్మదిగానైనను గ్రీకుసేనలు అన్నిరంగాలలో ముందుకునడచుచునేయున్నవి, కొన్నికొన్ని ముఖ్యములైన శత్రుదుర్గస్థానములను పట్టుకొనినవి, ఇటాలీయసేనలు ఆస్థానములనువదలి వెనుకకుపోవుటయు జరిగియుండినది, కనుక మొత్తముపై విజయముగ్రీకులదే,

ఇటాలీయసేనలు తీవ్రముగా పోరాడినతర్వాత నే ఓడిపోయి వెనుకకుపోవుచున్నవి కొద్దిరోజులక్రింద అనేకస్థలములలో ఇంతవరకు యుద్ధముసాగించినఇటాలీయసేనలనుతొలగించి క్రొత్తసేనలను ఏర్పాటుచేసినారు. కానిఇటాలీయులకు నష్టములు, అపజయములు మాత్రముతప్పుటలేదు పోరాటముచేయుచున్న ఇటాలీయదళములు చిందరవందరగానున్నట్లు, గ్రీకులకుచిక్కిన ఇటాలీయసైనికఖైదీలు చెప్పుచున్నారట ఇంకను గ్రీకులుముందుకు త్రోసికొనిపోవునప్పుడు ఇటాలీయసేనలు ఇంకను వెనుకకుపోవలసివచ్చినచో సముద్రములోపడవలసినదే కనుక ఇకముందు యశోహాన్యముత్యర్యాలని తెగించిపోరాడవలసినమెట్టు ఇటాలీయసేనలకుసన్నిహితమైనట్లు సైనికతంత్రజ్ఞులుచెప్పుచున్నారు

మొత్తము యుద్ధరంగము ౮౦ మైళ్ళదూరము విస్తరించియున్నది అందులో దక్షిణరంగమందు గ్రీకుసేనలు డిసంబరు ౧౪ వ తేదినాటికి ఏడ్రియాటికు సముద్రతీరముననుండునట్టి "చిమారా"పట్టణమునకు చాలదగ్గరకు (కొందరు ఆయిదుమైళ్ళనినారు) చేరినవి ఈపట్టణముకాంటికాన్వారాంటాకు ౨౦ మైళ్ళదూరములోనున్నది ఇటాలీయులు అప్పుడే ఈపట్టణమునుండి తమయుద్ధసామగ్రినంతా తీసికొనిపోయినారని కొందరును గ్రీకుసేనలతో తీవ్రముగాపోరాడుటకు ఆపట్టణముఎదుట తమసేనలను పేర్చుచున్నారని కొందరును చెప్పుచున్నారు టెపెలిని సమీపమందుకూడ ఇటాలీయసేనలు పోరాడిపోరాడి అనేకసైనికులనుపోగొట్టుకొని వెనుకకు తిరుగవలసివచ్చెను, మధ్యరంగమందు గ్రీకుసేనలు ప్రెమెటికి వాయువ్యదిశసమరికొంతభూమిని ఆక్రమించినవి, ఈ రెండురంగములలో ఇటాలీయులు తాముపోగొట్టుకొనియుండిన ప్రదేశములను తిరిగిరాబట్టుకొనుటకైపోరాడిపోరాడి అపజయమొందినారు ఉత్తరరంగములో గ్రీకుసేనలే పోరాటములను ప్రారంభకర్తలై సాగించుచున్నవి ఈరంగంలో నేమంచుబాధఎక్కువ పోగ్రాడెట్జ్ కు ఉత్తరమునను, వాయవ్యమునను ఈరంగంలో పోరాటముసాగుచున్నది డిసంబరు ౧౫ వ తేదినాటికి గ్రీకులు ఈరంగంలో మరికొన్నిచోటులను పట్టుకొనిరి, ఇటాలీయులు వెనుకకుపోయిరి ఈ ౧౫ వ తేదిన ఒకచోటమాత్రము గ్రీకులముందుకు పోవుటకుయత్నముచేసినను విఫలులైరి ఇదిఒక్కటే ఈమూడురోజులుగాను కనపడుగ్రీకుల అపజయవార్త

ఇకవిమానాల దాడులసంగతి డిసంబరు ౧౩ వ తేదిన ఇటాలీయవిమానాలు ఉత్తరయుద్ధరంగమందు గ్రీకుసేనలస్థానములన్నిటిపై సంచరించి బాంబులనువేసినవి, ౧౪ వ తేదిన గ్రీసుదేశంలో అనేకగ్రామములపై బాంబులనువేసినవి గ్రీసులోని బ్రిటిషువిమానాలుకూడ ఇటాలీయులవిమానాలస్థానమగు "వాలోనా"పై డిసంబరు ౧౪ వ తేదిన బాంబులువేసినవి

ఆఫ్రికాలో ఇటాలీయసేనల దురదృష్టము

ఇట్లు గ్రీసులో ఇటలీసేనలస్థితివిషాదకరముగనుండ ఆఫ్రికాలో ఇటాలీయసేనలస్థితిఇంకను విషాదకరముగనున్నది. ఆఫ్రికాలో లిబియానుండి ఈజిప్టుపైకివచ్చియుండెరి ఆసందుఈజిప్టుసరిహద్దుకును లిబియాసరిహద్దుకునుమధ్యనుండు సిద్దిబారానినాక్రమించిన ఇటాలీయసేనలను ఈజిప్టులోని బ్రిటిషుసేనలు అక్కడనుండిలేవగొట్టినతర్వాత తరుముకొనుచు లిబియాలోపలివరకుపోయినవి డిసంబరు ౧౫ వ తేదినాటికి ఇరుసేనలపోరాటము లిబియాసరిహద్దునుండి ౧౦ మైళ్ళు లిబియా లోపలఉండే బార్డియాప్రాంతములో జరుగుచుండెను-ఇప్పుడింక బ్రిటిషుసేనలుముందుకుపోవుటను ఆపవేయునను సూచనలుకనపడుచున్నవి ఇటాలీయసేనలుతమ లిబియాసరిహద్దునుండికూడ వెనుకకుపోవలసివచ్చి తమకులేకుండపోవలెనను స్థలములతో ఆసరిహద్దునందలి తమస్థానములనునిలుపుకొనుటకైతీవ్రముగపోరాడినను ప్రయోజనము లేదయ్యెను సోలంలో ౧౫ వ తేదినాటికింకను ఇటాలీయసేనలుండినట్లు ఆప్రదేశముపై బ్రిటిషువిమానాలుదాడులు చేయుచుండుటవలన తెలిసినది, సిద్దీబారానిప్రాంతములో యుద్ధముజరిగినప్రదేశము యొక్కవైశాల్యము ౧౨౦౦ చదరపుమైళ్లు ఇంతప్రదేశమునుండి శత్రువులేచిపోవునప్పుడు ఏఏచోట ఎంతయుద్ధసామగ్రులను వదలిపెట్టిపోయెనో ఏఏచోటఎంతమంది ఇటాలీయసైనికులు ఖైదీలుగ బ్రిటిషువారికిచిక్కిరో మొత్తముసమగ్రములైన లెక్కలను తేల్చుటకుకొంత ఆలస్యముపట్టగలదు కొత్తలెక్కలుఅందువుండుకొద్ది పూర్వము తేల్చబడినమొత్తములు హెచ్చుచుండును కనుక ఇదివరలో ౨౦౦౦౦ మంది ఇటాలీయసైనికులు ఖైదీలుగచిక్కిరని తెల్పబడియుండినది ఇప్పుడు ౩౫౦౦౦ మందిగమారినది ఇదివరలో ఇటాలీయసేనానాయకులగొప్పనాయకులు ముగ్గురుచిక్కినట్లుచెప్పబడియున్నదానికి మరియిరువురు అధికముగచేర్చబడినారు వారలపేరులుసగా ఈజిప్టుప్రధాననగరమగు కెయిరోలో చెప్పబడుచున్నారు ఈప్రదేశంపయాత్రకొఱకై ఇటాలీయులు పేర్చిపెట్టుకొనియుండిన ఆహారసామగ్రియు, యుద్ధపరికరసంభారములునుపూర్తిగా బ్రిటిషువారికిచిక్కినవి అవి బ్రిటిషుసేనలు అగ్రభాగదళములకు ఉపయోగించగలవనుకొనుచున్నారు

నూడానులో ప్రతిచోట బ్రిటిషుసేనలు ఇటాలీయసేనలపైకిపోయి పోరాడినష్టపరచి చికాకుపెట్టుచున్నవి ఇట్లు డిసంబరు ౧౧, ౧౨, ౧౩, ౧౪ వ తేదిలలో జరిగినది

ఇకతక్కినవి లిబియాలోను, ఆఫ్రికాలోని ఇతరచోట్లను ఇటాలీయులసైనికులు యుద్ధసామగ్రులు, యుద్ధపరికరములు ఉన్నచోట్లపై బ్రిటిషువిమానాలనుండి బాంబులదెబ్బలనుగురించిన వార్తలు. ఈవిమానాలదాడులు సిద్దీబారానివిజయముతర్వాత చాలతీవ్రతరములైనవి ఇట్టిదాడులు ౧౨ వ తేదిన, ౧౩ వ తేదిన, ౧౪ వ తేదినకూడజరిగినవి ఈదాడులవల్ల ఇటాలీయులకు గణించదగినష్టములుకలిగెనని సూచనలున్నవి ౧౨ వ తేదిన టోబ్రుకురేవుపైనను, ఆరేవువద్ద "యల్ ఆడెం" అనుచోటవిమానాశ్రయముమీదను, బార్డియాలోని సామానుకొట్టములమీదను విమానాలమీదను బాంబులువేయబడగా బార్డియాలోని సామానుకొట్టములమీదను విమానాలమీదను బాంబులువేయబడగా బార్డియాలోని మూడువిమానాలునాశమైనవి యల్ట్మెనిలో ఒక ఇటాలీయవిమానముక్రిందకూల్చబడెను, మరియొకటిపాడుచేయబడెను ఆఫ్రికాలో బ్రిటిషువారితోకూడనుండిన ఆస్ట్రేలియావిమానాలు మూడుఇటాలీయవిమానాలను క్రిందకూల్చెను బ్రిటిషువిమానాలు మరిరెండు ఇటాలీయవిమానాలను ధ్వంసముచేసె - తూర్పుఆఫ్రికాలో బ్రిటిషువారితోడువచ్చిన రొడీషియావారివిమానాలు గుబ్బాలో సైనికులుండు గుడిసెలనేకములపై బాంబులువేసి మాడ్చివేసెను డిర్ డావాలవద్ద మోటారువర్కుషాపులకు సంబంధించిన రెండుషెడ్డులు మంటలపాలుచేయబడెను, ౧౩ వ తేదిన డెర్నాలో సైనికులనివాసాలపైనను వైర్లెస్ స్టేషనుమున్నగు ఇతరసైనికసామగ్రిమీదను, బార్డియామీదను, గుబ్బి, గాంబటు, ట్మిమి, బొంబా, ... లాలలో ఇటాలీయులసైనికసామగ్రిమీదను బ్రిటిషువారు బాంబులువేసిరి ఈదాడులలో మొత్తము ౧౫ ఇటాలీయవిమానాలు క్రిందకూల్చబడినవి, బ్రిటిషువి ... విమానాలు నష్టమైనవి ౧౪ వ తేదిన తూర్పుఆఫ్రికాలో ... రాలోవిమానాలమీద, డిరెడావాలో పెట్రోలుసరఫరాచేసేస్టేషనమీద, ఆస్మారాలో ఇటాలీయవిమానాల వర్కుషాపులమీద బ్రిటిషువిమానాలు బాంబులువేసెను ౧౪ వ తేదిన మధ్యధరా ప్రాంతములో ఇటాలీయ విమానాలు ... బ్రిటిషువిమానాలు బాంబులువేసెను ఈదాడులలో ...

బాల్యవివాహ శాసనం

హైద్రాబాదు స్థానికశాసనసభలో బాల్యవివాహశాసనము చర్చకురానున్నదని సికింద్రాబాదులో కొందరుకోమట్లు సుకాణాలుమూసినారు వారిగుమాస్తాలనుపంపినారు వారిలోకొందరు జెండాలుగొని మహాలులతో సభాభవనంముందరగోడ్డుపై కొంతసేపునిలుచుకొన్నారు ఈ విధంగా మంగళ, బుధవారాలలో (నిన్న మొన్న) నిలుచుకున్నారు

నిన్నటిదినం సికింద్రాబాదు సనాతనులలో కోమట్లే ఎక్కువగా కనపడినారు, ఎక్కువ ప్రాతఃప్రాతలలో పాల్గొన్న బ్రాహ్మణ సనాతనులు కనబడలేదు, సీతారాంబాగు మరి సికింద్రాబాదునుండి సుమారు ౫౦ మంది శ్రీవైష్ణవులు సువర్ణంగా వచ్చుట నిలబడినారు మొత్తముపై ౨౦౦మంది సనాతనులునిలిచినారన్నమాట. మూడు బట్టపేలికలపై "బాల్యవివాహం రద్దు" అని త్రిభాషలలో వ్రాసుకొని పట్టుకొన్నారు. ఇంతలో సంస్కారులు (అందరును ౨౫ఏండ్లలోని యువకులుగానే కనబడినారు) వారు సుమారు ౩౦౦మందికిపైగా ఉండినారు. ఉభయులలో మాటలు ఒకరిపై ఒకరు వేసుకొన్నారు ౧-౨౦నుండి పోలీసువారు ఉభయులను వేరువేరుగా విడదీసి చేతులు కలుపుకోకుండా అగబట్టినారు. మధ్యాహ్నం ౨ కొట్టేవరకు ఈవిధంగా వారు ఇచ్చట ఆగినారు. నిన్నటివరకు సభలో ఈశాసనము చర్చకురాలేదు.

టాలీయవిమానాలు పాడుచేయబడెను మొత్తము మూడుబ్రిటిషువిమానాలే తిరిగి స్వస్థానాలకురాలేక, మొదటిసారిగా ఇటలీవారి క్రోటోనుపట్టణముపై బ్రిటిషువిమానాలు డిసంబరు ౧౩ వ తేదిరాత్రి బాంబులనువేసెను ౧౪ వ తేదిసేపిల్సుపై బ్రిటిషువిమానాలదాడిచే ఒక ఇటలీఓడ మునిగిపోయెను ఒకఓడలో నిండుకదెబ్బలుతగిలెను

ఈవిధంగా శత్రువులచే దెబ్బలుతినుచున్న ఇటాలీయులసుమాలి గేనక్కపై తాటికాయపడినట్లుగా గృహకల్లోలవదిక్కులుకూడతటస్థించినట్లుగా కనపడుచున్నది ఇదివరలో ఇటాలీయులు జయించుకొన్న అబిసీనియాలోను తూర్పుఆఫ్రికాలోను ఇటాలీయులపై తిరుగుబాట్లు జరిగేటట్లున్నవని లండనుకు సమాచారం తెలిసినదట ఇటలీయొక్క ప్రస్తుత అపజయాలను ఇప్పటినాయకులేకారణమని ఇటలీయ ఫాసిస్టుపార్టీలోని తీవ్రవాదులు అనుచున్నారనియు, ఎప్పుడో ఒకరోజు వారలు తిరుగుబాటుచేసి ఇప్పుడున్న నాయకులను తొలగగొట్టుటకు యత్నించుటలో ఇటలీలో నే రక్తపాతము జరుగుట తప్పదని ఒక అమెరికను పత్రికేయుడు ఊహచేయుచున్నాడు

మధ్యధర సముద్రంలో "నయాడే" అను ఇటాలీయ ... సిద్దీబారాని ... బార్డియాలో బ్రిటిషుసేనలకు తోడ్పడబోవుచుండె ... బ్రిటిషు ... టకెళ్లు బాధించబోయి తా ... డిసంబరు ౧౫ వ తేదిన పట్టుబడినారు

మొత్తముమీద ఇటలీఒకవైపునదెబ్బతిని ... ముద్దలకొలది ... గ్రీసుచేతులలో అల్బేనియాలోపరాజయము ... ఆఫ్రికాలోపరాజయము ... సంపాదించుకొన్న జర్మనీకి ... యుద్ధం ... ఇటలీచేతనయేమి ... జర్మనీపైపడి ... ఇందుకు దేశ్మనీకి ... ఆఫ్రికాలోగాని పోరాడుచున్న ఇటాలీయసేనలకు తమసేనలను సహాయముపంపుటసాధ్యముకానిపని ఒకటిమాత్రము మిగిలియున్నది- అదియేమన పరిస్థితులు ఇంకను ... శత్రుమనకు వికటించునుముందు జర్మనీ ... విమానాలదాడులు, సముద్రంలో ... లపైదాడు ... కసేసి బ్రిటను ... ఇదియుంకా ...

బ్రిటను ...

బ్రిటను, ... బ్రిటను ... విమానాలు ... డిసంబరు ౧౨ వ తే నుండి ౧౪ వ తేదివరకు ... తీవ్రముగ లేవు. కా

రణముచలికొంతవల్లకి ఏగినదిక్కులు-అందులో పగటిపూట దాదాపులేనట్లేచెప్పవచ్చును, ౧౨ వ తేదిరాత్రి ఉత్తర ఇంగ్లాండులో పరిశ్రమల సంస్థలున్న చోట్లపై బాంబులువేయబడగా కొన్నియిండ్లు, కొన్నిరోడ్లుపాడయ్యెను షెఫీల్డుపై చాలతీవ్రమైనదాడులుజరిగెను, మొత్తము రెండుజర్మనువిమానాలు బ్రిటిషువారిచే పాడుచేయబడినవి ౧౩ వ తేదిరాత్రి తూర్పుసముద్రతీరమందుకొన్నిచోట్ల కొద్దిదూరములో పగలు బాంబులుపడుటయేలేదు. ౧౪ వ తేదిరాత్రి దాడులుచాలకొంచె సాయంకాలము నేమ్స్ నది ముఖద్వారప్రాంతములోని ఊళ్లలో బాంబులుపడుటచే కొన్నియిండ్లుపాడయ్యెను డిసంబరు ౧౪ వ తేదితో అంతమగువారంలో బ్రిటనుపై జర్మనుదాడులవల్ల ఒక్క బ్రిటిషువిమానమైనను నష్టముకాలేదు ౧౨ జర్మనువిమానాలునష్టమయ్యెను.

ఇకజర్మనీపైనను, జర్మనీ ఆక్రమణలోనున్న ఫ్రాన్సు, హాలెండు మున్నగుదేశాలమీదను ఇదే డిసంబరు ౧౨, ౧౩, ౧౪ వ తేదిలలో బ్రిటిషువిమానదాడులుగమనించతగినవి ౧౨ వ తేదిరాత్రి, ౧౪ వ తేదిరాత్రి బ్రిటిషువిమానాలు జర్మనీపైగాని, జర్మని ఆక్రమణక్రిందనుండే దేశాలపైగాని ఎటువంటిదాడులనుచేయలేదు ౧౩ వ తేదిరాత్రి ... జర్మను నౌకానిర్మాణస్థలాలపైన ... విమానాశ్రయాలపైనను బోర్డియాలో జర్మను ... బ్రిటిషువిమానాలు బాంబులనువేసినవి

... బ్రిటను ...

ప్రకటన

యుద్ధముకొరకు కంబళ్లను సప్లైచేయగలిగిన గుత్తేదార్లు తమటెండరులను చందు ౨౩ బహిమన్ స॥౧౩౫౦ ఫసలీ లోగా దఫ్తర్ నిజామత్ సవత్ హిర్ఫత్ సర్కారెఆలీ బేగంపేట ప్యాలెస్ యెక్బాలుద్దౌలా దేవిడి సికిందాబాదునకు పంపుకొనవలయును

కంబళ్లు మహబూబ్‌నగర్, నిజామాబాదు, మెదకు జిల్లాలలో మాత్రమే తయారుచేయబడినవి అయి యుండవలయును

వివరములకు-

ఇక్ స్పెల్ ఎక్స్పర్ట్ దఫ్తర్ నిజామత్ సవత్ హిర్ఫత్ బేగంపేటవారిని కలిసి తెలుసుకొనగలరు.

జాతీయ గ్రంథములు

హైందవ ధర్మవీరులు	౦-౬-౦
ప్రాథమిక స్వత్వములు	౦-౪-౦
కమాల్ పాషా జీవితము (రెండు భాగములు)	౦-౧౨-౦
ప్రజలు-ప్రభుత్వము	౦-౬-౦
ఔంధు సంస్థానము	౦-౯-౦
కాంగ్రెసు-సంస్థానాలు	౦-౬-౦
సంస్థానసమస్యలు	౦-౬-౦
గాంధిమహాత్ముని (రెండుభాగములు)	౦-౭-౬

సభ్యులకు ప్రత్యేకము

వార్షికమూల్యము రు ౧-౮-౦లు

దేశోద్ధారక గ్రంథమాల

సికింద్రాబాదు

ఆఫ్రికాలో బ్రిటిష్ విజయములు

పార్లమెంటులో బ్రిటిషు ప్రధాని ప్రకటన

లండన్, డిసంబర్ ౧౦

నేడు బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో ప్రధాని చర్చిలుగారు ప్రకటన గావించుచు, ఈజిప్టు పశ్చిమ ఎడారిలో బ్రిటిషు సేనలు, విమానాలు, నౌకాదళములు, స్వతంత్ర ఫ్రెంచి సైన్యముల తోడ్పాటుతో ౭౫ మైళ్ళు ముందుకు సాగి ఇటలీవారిని ఓడించి, జయము గాంచెనని చెప్పిరి. అయన ఇట్లు చెప్పెను "ఫ్రాన్సు ఓడుటవలన మధ్యధరా సముద్రములో మనకు ఆపద యేర్పడియుండెనని కొన్ని నెలల క్రిందట చెప్పియుంటిని. బ్రిటిషు పైశత్రువులు దాడి వెడలువరకు భయమేర్పడినప్పుడు ఈజిప్టు పై శత్రువులు దాడి చేయవచ్చునని చెప్పియుంటిని, గాని ఈ దేశము గూర్చి మధ్యప్రాచ్యము వెళ్లినప్పటికి అచ్చటి సేనాధిపతియగు సర్ ఆర్చిబాల్డు వెవెల్ గారికి సహాయము గా మరి కొన్ని సేనలు పంపబడియుండెను, బ్రిటిషు వారు తమ్ము దామే రక్షించుకొని శత్రువులమీదికి పోవుటకు తగిన సైన్యములు వెవెలు గారి సహాయమునకు పంపబడియుండెను. అసమయమున, ఇటలీవారు గ్రీసుమీదికి దండయాత్ర వెడలుట చేత ఈజిప్టు నుండి బ్రిటిషు విమానదళములో చాలభాగము గ్రీసు సహాయము కైవపంపవలసివచ్చెను గ్రీసువారి విజయమునకు మన విమానదళము వారు చాల తోడ్పడిరి. కాని ఈజిప్టులో తాత్కాలికంగా మనసేనలు సన్నగిలుటచేత డిసంబరు ౭వ తారీకువరకు ఇటలీ సేనల మీదికి మనవారు దండయాత్ర చేయ వీలులేక పోయెను. డిసంబరు ౭వ తారీకున సర్ మెయిట్లెండు విల్సన్ గారి అధిపత్యమున బ్రిటిషు సేనలు ఇటలీ వారి శిబిరములమీదికి దాడి వెడలిరి. ఈ సైన్యములో బ్రిటిషువారు, సామ్రాజ్య సేనలు, స్వతంత్ర ఫ్రెంచిసేనలు కలిగియుండెను (కరతాళధ్వనులు) గొప్పసేనలు ౭౫ మైల ఎడారి ప్రదేశము గోముంకు రభోంటు సామాన్యమైనపనికాదు. ఈ పాలుకున్నమైనపని కొంతఈపని జయప్రదముగా నిర్వహింపబడెనని తెలిసి ప్రభుత్వమువారు చాల సంతోషించిరి సముద్రతీరమున నున్న సిడిబరాని నుండి ఎడారిలోనికి ౭౫ మైళ్ల పొడుగున అనేక ప్రదేశములలో నిన్న డిశంబరు ౯వ తేదిన ఉదయము మనసేనలు శత్రుసైన్యములతో తలబడి యుద్ధము చేసెను ఇటలీవారు రక్షించుచున్న ఒక ప్రదేశముపై మొగటదాడి జరిగెను. ఆ ప్రదేశమునదాదాపు ౫౦౦మంది ఖైదీలు, చాల యుద్ధసామగ్రి మనవశమయ్యెను, ఇటలీ సేనాధిపతి మనవశమయ్యెను. అనాడే కొంతకాలము గడిచిన తర్వాత ఇటలీవారు రక్షించుచున్న రెండవ ప్రదేశము మీదికి మనసేనలు వెళ్లెను. మొదటి దానికంటె ఈ ప్రదేశము చాల దుర్గమమైనది ముఖ్యమైనది ఇది సముద్రమునకు దగ్గరగానున్నది ఈ ప్రదేశము కొన్ని సైనికులు, యుద్ధసామగ్రిమన సేనల వశమయ్యెను ఇతర బ్రిటిషు సేనలు సిడ్డిబరానీ బక్ బక్ లమధ్య ప్రదేశము చేరి అచ్చటయిటలీవారితో యుద్ధము చేసి ఖైదీలను, సామగ్రిని పట్టుకొనెను ఇచ్చట జరుగుచున్న యుద్ధఫలితములను యిప్పుడే నిర్ణయింపవీలులేదు. ఐనను యిప్పటికి జరిగిన యుద్ధంలో మనకు జయము కలిగెనని చెప్పవచ్చును.

బ్రిటిషు యుద్ధనౌకలు రేవుపట్టణములపై, ముఖ్యముగా సిడ్డిబరానీ [illegible] ప్రదేశముపై [illegible], బ్రిటిషు విమానములు ఆదివారము నాడు బెంఘజీ విమానాశ్రయముపై తీవ్రమైన దాడులు గావించెను. అనాటిరాత్రి నిన్న ఉదయము పోరాటమునకు ఉపక్రమణికగా ఇటలీవారి విమానాశ్రయములపై నెగిరి చాలనష్టము కలుగజేసెను"

తిరువాన్కూరులో సమాధానము

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి విజయము

మద్రాసు, డిసంబరు ౧౧

గాంధిమహాత్ముడు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని తిరువాన్కూరు ప్రభుత్వమునకును తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెసునకును సమాధానము కుదుర్చుటకై నియమించి యుండిరి. డాక్టరు పట్టాభిగారు ఆకార్యమునందు విజయము నందినట్లు తెలిసినది. ఈమధ్య తిరువాన్కూరు దివాను సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారును మదరాసు వచ్చినప్పుడు పట్టాభి సీతారామయ్యగారు తిరువాన్కూరు దివానుగారితోను, తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడగు జి రామచంద్రన్ గారితోను ఈ విషయములను చర్చించినట్లును, వారందరికిని అంగీకారమైన ఒక సూత్రము కుదిరినట్లును తెలియుచున్నది

బొంబాయినుండి సర్ సి పి రామస్వామి అయ్యరుగారు తిరువాన్కూరుకు తిరిగిపోయి ఈ సూత్రపు ఆధారముపై ఒక ప్రకటన చేయవచ్చునను ఆశగలదు గుంటూరులో జరిగెడి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశమునకు పోయి, అటునుండి డిసంబరు ౨౦వ తేదినాటికి డాక్టరు పట్టాభిగారు తిరువాన్కూరు పోగలరు

తర్వాతి వార్త

తిరువాన్కూరు ప్రభుత్వమునకును అక్కడి స్టేటు కాంగ్రెసునకును సెటిల్మెంటు [illegible] దనుమాట సత్యము కాదనియు, డాక్టరు పట్టాభిగారు మాట్లాడిన ఏర్పాటును స్టేటుకాంగ్రెసు నాయకుల ఆమోదము లభించలేదనియు "అసోసియేటెడ్ ప్రెస్సు" వారొక ఖండన చేసినారు

ఉచిత పుస్తకములు

[illegible] దాసు గారిచే రచియింపబడిన [illegible] న్నియు కొనవచ్చును.

[illegible] ముతునామా బ్రాహిందు వె.౦-౧-౨-౦

[illegible] ముతునామా — బీవి ౦-౧ ౨

[illegible] ముతునామా [illegible] ౧-౦-

హిదాయతునామా గిజా ౦-౧-

హిదాయతునామా సెహాతు ౦-౨-౦

యీ ధరలు రెండు నెలలు మాత్రముండును.

[illegible] —

చందా నారాయణ శెట్టి,

చార్ కమాన్ హైదరాబాదు దక్కన్

అని వ్రాయవలయును

జైలులో పండిత నెహ్రూ జీవితము

ఇప్పుడిప్పుడే అలవాటు పడుచున్నాను

[illegible] జైలునుండి [illegible] పోయిన [illegible] వారి [illegible] గూర్చి [illegible] రిక ప్రాసినలేఖలో క్రిందివాక్య [illegible] విశేషముగా [illegible] ప్రకటించబడినది.

"నేను క్షేమముగానే [illegible] ఒక నెలనుండి నేను జైలులో [illegible] నేను ఈసంగతిని ఒకవేళ మరిచిపోయేటట్లుంటే జ్ఞాపకము చేయుటకు [illegible] ఈనెలలో నాకు [illegible] అనుమతి లేకుండా చేసికొనవలసిన [illegible] కొంతకాలము పట్టును. నేను పుస్తకము చదివినాను [illegible] జైలు [illegible] చేయవచ్చును. నేను [illegible] కొనుట, కదులుట, [illegible] మైనంత ఆనందముగా [illegible] కాలము సరిపోవును.

"తర్వాత నేను తప్పక ప్రారంభించితిని. మొగట అధికకష్టమైనపనియే. [illegible] నేల గట్టిది. సులభముగా నేను అలసి పోవుదును నేను చేసినపని [illegible] వేసినది. కాని [illegible] అనాటు పై బాగైనది. తర్వాత, నేను [illegible] ప్రాణాయామము చేయుచున్నాను. నాశరీరము [illegible] అందువల్ల [illegible] సూర్యోదయమునకు [illegible] మైదానమున పోయి [illegible] చేసి సూర్యోదయము చూచుచుందును నేను నక్షత్రములు ఇంకను అస్తమించుచున్నప్పుడే నిద్రలేచెదను ఆకాశము [illegible]

"నాపడకభాగములు సన్నబారినవి [illegible] యుమంచికే అనినీవను ? [illegible] కొంచెము కాని ఇప్పుడు [illegible] వదలివేసినాను నేను [illegible] ఈప్రకారము [illegible] "చక్కగా [illegible] నాతో చెప్పగలరు" అని జవహరులాలుగారు వ్రాసినారు

[illegible] సౌకర్యాలనుగురించి [illegible] గారు ఇచ్చినారు "అసలు ఏర్పాటు ఏమనగా నెలకు రెండుసారులు ఎవరితో గాని మాట్లాడవచ్చును నెలకు రెండుజాబులు వ్రాయను [illegible] సొంతవ్యవహారములకు సంబంధించి యుండవలెను. ఈ ఏర్పాటు [illegible] ఇంకను విస్తరింపవచ్చును. నేను నానివాసములో [illegible] పలుమారులు నేను ఎవరితో గాని మాట్లాడవచ్చుననియు, జాబులు వ్రాయవచ్చుననియు, పుస్తకములు చదువ [illegible] కొనవచ్చుననియు, [illegible] ఆ మెరీగారు చెప్పలేదా! అదినిజముకావచ్చును. వారు చెప్పినదనిని నేను [illegible] నేను ఒకరకపుపాంతగిదిలో ఉంటున్నాననియు, ఇంకొక్కటేమీ [illegible] ఇదిదాదాపు వనజీవితము గాని వనమైతే లేదు",

తనకూతురు ఇందిరా నెహ్రూనుగురించి జవాహర్లాలుగారు ఇట్లు వ్రాసినారు "ఇందిర వచ్చివేయగలదనుకొన్నందుకు సంతోషించియున్నాను. [illegible] ఆపద్రవభయము [illegible], నిజమే కాని ఒంటరిగా ఉండి [illegible] తలచుటకంటె అనుపద్రవములనెను [illegible] అవి రాదలచినచో అట్లేరావచ్చును ఎట్లుకావలెనో అట్లాగే వ్రుతుంది జీవితం మనకందరికీ [illegible] కష్టతరమవుతున్నది. పూర్వం అనుభవించిన హాయిరోజులు మరలరావు. అవి మరల ఎప్పుడువస్తాయో ఎవరికీ తెలియదు ఉన్న దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలె గాని, లేనిదానికై ఏడ్చి ప్రయోజనమేమి? ఇంతమానసిక వ్యధతో పోల్చిచూస్తే శరీరబాధలు ఒక లెక్కలోనివి కావు, జీవితము సుఖంగా ఉన్నా కష్టంగా ఉన్నా ఏదో కొంత అనుభవించుచునే ఉండవచ్చును. కాని అధికమంచిగా అనుభవింపదలచితే, గాన్ని [illegible] అనుభవింపవలసిన కష్టాలను ఎవరుగాని లెక్కచేయరాదు

కరీంనగరం

జిల్లా రైతుల యాత్రలు

(స్వ వి) ౮-౩-౪౦ ఫ

ఈసంవత్సరము పునాసమరియు అబిష్టైరులు నష్టపడి పూర్తిగాపంటలు పోవుటచేకరీంనగరము జిల్లాలోనిఅన్ని తాలూకాలరైతులు వందలకొలది గుంపులుగుంపులుగా, జిల్లాముఖ్యస్థానములో అవ్వలుతాలూకాదారుగారివద్ద విజ్ఞప్తులు పెట్టుకొనుచున్నారు ఈయాత్రలు ౮వ బహిమన్ నుంచి సాగినవి ౮వ తేదినాడుసిరిసిల్లా తాలూకాలోని గ్రామాలరైతులువచ్చి మాపంటలుచెడిపోయినవి మాఫీయివ్వగలరు, ౭ తవత్సర బరాయింద మాఫు చేయగలరనిదరఖాస్తు తీసికొనిరాగా, రైతులను చప్రాసీలుగెంటెరి పోకున్న పోలీసులతో గెంటం చిరి రైతులుమూడురోజులువేచియుండి, ఆతిదీవముగా బతిమాలుచు శ్రీవారికేదరఖాస్తుఅందింగి రి శ్రీవారుదరఖాస్తుచదువుకొని మీపంటలు బాగున్నను అబద్ధపు దరఖాస్తుయిచ్చి మాఫీగోరుచున్నారు మీకు మాఫీల అలవాటు పడిపోయినది కావున మాఫీదొరకబోవు అనిచెప్పి రైతులను పంపివేసిరి. మాఫీదొరకకున్న హైదరాబాదుయాత్రలుసాగింతుమని రైతులనుకొనుచున్నారు

తర్వాత ౯వ తేదీన కరీమునగరము తాలూకాలోని పెక్కు గ్రామాలరైతులు వందలకొలదివచ్చి మాఫీదరఖాస్తు పెట్టుకొనిరి మాఫీదరఖాస్తులకు టిక్కెట్లు అవసరము లేకున్నను, తాలూకాదారుగారుటిక్కెట్టులేనిది దరఖాస్తుచూడమనిరి బీద రైతులుటిక్కెట్టు అనవసరమనిచెప్ప సాహసించక, కడుప్రయాసపడి టిక్కెట్టుకొనిదరఖాస్తుకంటించి తీసుకొనిపోగా, చపరాసీదరఖాస్తునుతీసుకొని, పేష్కారుగారికివ్వగా "బిలాలివాజాపరీకుతార్" అని వ్రాసిరి అవ్వలుతాలూకాదారు సంతకముచేసిరి, నేడు రైతులిచ్చినదరఖాస్తులన్నిటిపై వ్రాయబడినది

౮-౩-౪౦ ఫ తేదీన అవ్వలు తాలూకాదారుగారుచొరాపోయియుండిరి సిరిసిల్లతాలూకాపెక్కుగ్రామాదుల రైతులు, కరీంనగరముతాలూకాపెక్కుగ్రామాదుల రైతులు కొన్నివందలమంది మదదుగారుమాలువద్దదరఖాస్తు పెట్టుకొని ఆదరఖాస్తులలో కరీంనగరముతాలూకా రైతులదఖాస్తుపై "తాలూకాలోని పైరు చెడినమాటనిజమే, నేనుస్వయముగా జూచినాను" కాని "సిరిసిల్ల విషయమునాకు తెలియదు, తహశీల్దారుకువ్రాయుమని అవ్వల్ తాలూకాదారుగారి సన్నిధిలోకిపంపుడు" వనివ్రాసిచెప్పిరి కాని సిరిసిల్లతహసీలుదారుగారు పూర్తిపంట వ్రాసినారట సిరిసిల్ల తాలూకాలో నాల్గణాలకంటె తక్కువ పంటపండినది.

దినదినము రైతులయాత్రలు ఎక్కువగుచున్నవి. మాఫీలుయివ్వకున్న బ్రతుకలేమనియు అవ్వలు తాలూకాదారుగారు మాఫీయివ్వకున్న ఇకముందు హైదరాబాదుకు ఈయాత్రలను సాగించెదమని రైతులుచెప్పుకొనుచున్నారు,

రైతుపై పోలీసుజవానుచర్య

దర్ఖాస్తులిచ్చుటకై ఒకగ్రామంరైతులు ౫ బహిమన్ ౫౦ ఫ నాడు తాలుకదారుబంగ్లాకుపోగా పహరాపైనున్న కానిస్టేబిల్ తుపాకీకుందాతో ఒకరైతునుకొట్టెనట లోనికిపోకుండా నిరోధించెను కాని రైతులువినక లోపలదూరి ఇకరేమిచేయుదురో చేయండి మేముతిండిలేకసగము ప్రాణములతోవచ్చినాము పూర్తిగాచంపిరేసిన మాకష్టములుపోయును అనిపలికెను, తాలుకదారుగారుకూడ ఇట్లునిరోధించగా ఎట్లువచ్చినారని కోపగించినారట కాని రైతులు శ్రీవారితోకూడా ఆట్లేబదులుచెప్పిరి చివరకు దర్ఖాస్తు తీసికొనక తప్పినదికాదు

శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య

నిర్మలతాలూకాలోచేరిన జెవిలగ్రామానకు సమీపములోవుండు పొన్నకూరుగ్రామములో పటేలుముత్యపురెడ్డిగారి ప్రార్థనచే శ్రీశ్రీ జగద్గురుశంకరాచార్య హంపీ విరూపాక్షపీఠస్వాములవారు విజయంచేసిరియిచ్చట శ్రీదత్తజయంతి మూడురోజులుజరుగగలదు

భువనగిరి

హిందీ పరీక్షలు

ఇక్కడ కొందరు హిందీ భాషాభిమానులు శ్రీయుత మల్లేశ్వరరావు (సికింద్రాబాదు) ఉ నారాయణస్వామి (బలరామ్)గారల ప్రోత్సాహముచే హిందీనభ్యసించి ఆగస్టు౧౯౪౦ సంవత్సర పరీక్ష శ్రీ మార్వాడి పాఠశాలకేంద్రము సికింద్రాబాదలో పరీక్షనిచ్చి ఉత్తీర్ణులైనారు

రాబోవుపరీక్ష ఫిబ్రవరి ౧౯౪౧వ సంవత్సరములో జరుగును స్థానికులలో చాలామంది యువకులు రాష్ట్రభాషా మొదలగు పరీక్షలకు తయారగుచున్నారు ఈపరీక్ష ... భువనగిరిలోనే ... చేయుచున్నారు ... హిందీపాఠశాల ... పరీక్షలు ... పుస్తకములు మొదలగు ... గోరుచున్నారు ...

దాశరథి ... కార్యదర్శి

మహబూబునగరం

విగ్రహారాధన చేయవలయును

(స్వ. వి.) ౧౨-౩-౪౦

మొన్న ఆంధ్రబాలసంఘములో శ్రీమాందుగాడల తిరెడ్డిగారి అధ్యక్షతక్రింద "విగ్రహారాధన చేయవలయునా? లేక చేయకూడదా?" యను చర్చ జరుపబడెను. సంఘసభ్యులఅనంతరము శ్రీ పి. జానకిరామశర్మగారు విగ్రహారాధనచేయవలయునని చర్చించుచు సాకారబ్రహ్మను తెలుసుకొనినతర్వాత నిరాకారబ్రహ్మను తెలుసుకొనవలయును. భక్తియను లక్ష్యము కుదురుటకై విగ్రహములు అవసరమని తెల్పిరి శ్రీదేవీ పసాదుగారు విగ్రహారాధనలచే జీవహింసలు అనాచారములు చాలాజరుగునవియు, వివిధమతభేదములుకలుగునవియు చర్చించిరి. విద్యార్థులువిజ్ఞానమును సంపాదించవలయును, కావున 'ఆగస్త్యం ఎతురాచారము'అను గొర్రెదాటును అంగీకరించవలదనిరి,

శ్రీ ఏ. చెన్నకేశవులుగారు విగ్రహారాధనమూఢుల కేతగునవియు, నవనాగరీకులగువారువిశ్వాలభక్తితో తమయాత్మయందున్న ఆత్మారాముని గ్రహించి భజించగలరనియు తెలిపిరి వీటిలో మతభేదములుగల్గి మాకులము మాకులమయని పోరులాడుదురనియు శివుడు, విష్ణువు నక్త... ననిచిత్రవిచిత్రములగు విగ్రహములను పటములను నిర్మించివాటినిఅపహాస్యముచేయుచున్నారేకాని భక్తితోభజించుటలేదనియు, వీటినిచూచి అన్యమతస్థులు మనము చేయుచుండు జీవహింస, అనాచారము, దౌర్జన్యమును గూర్చిచర్చింప్రచు నవ్వుచుందురనియు, మనఆత్మలోనే విగ్రహము నిర్మించుకొని ఆత్మారాముని భజించవలయునని యు తెల్పిరి,

తుదకుఅధ్యక్షులవారు సంపోషవలోకన చేస్తూ విగ్రహారాధన భక్తియనులక్ష్యము కుదురుటకైనను రియు పెద్దలయొక్క ఆచరణచెప్పకూడదనిబోధించిరి,

సభ్యులుకొందరేవచ్చియుండిరి కావున మాలపక్షముసుస్థిరపరచుటకై 'విగ్రహారాధన చేయగలయునని తీర్మానించిరి' సభరాత్రి ౭ గంటలకుముగిసెను

హనుమజ్జయంతి అన్నదానములు

(ఒకవిలేఖరి)

మహబూబునగరు ౮ బహిమన్ ౧౫

ఇచ్చటికి ౫మైళ్లదూరములో వెనిరె అనుగ్రామముకలదు. అచ్చటఅంజనేయ ఆలయమొకటికలదు. ఈమార్గశీర్ష శుద్ధ త్రయోదశినాడు హనుమజ్జయంతి గ్రామప్రజలు పెద్దలగువారు అతి ఉత్సాహముగాజరిపిరి మరునాడు ఊరయము బీదలకు అన్నదానము చేసిరి. నన్నూరుమందికిపైగా భుజించిరి. సాహుకారగురుకిష్టగుప్తగారు మరియు క్రిష్ణారెడ్డిగారును ఈఉభయులు కలసి ఒకరిసహాయములేకయే వటువండి వడ్డించిరి. బీదలంతరుకూర్చునిభుజించుకాలమున మధ్యన నిలుచుండ శ్రీయుత ఆలూరి నరసింహారావుగారు హనుమజ్జయంతిగురించి ఉపన్యసించిరి. తర్వాత బ్ర॥శ్రీ॥ పల్లెర్ల రామచంద్రశర్మగారు బీదలస్థితిగతుల ఉపన్యసించుచు గ్రామపట్వారిగారగు నరసింహరావుకొనియాడిరి

రాయచూరు పత్తి

రాయచూరుజిల్లాలోని నల్లరేగడిలో పత్తి పండుతుంది అందుమవ్యవసాయశాఖవారు కొత్తరకంపత్తి ఆని పెట్టివేయించినారు అది యెక్కువపంటనిచ్చినది దాన్ని వేసినరైతులకు రెండున్నరలక్షరూపాయిల పైకం యెక్కువగా లభించింది ఇప్పుడు ౮౨౦౦౦ ఎకరాలలో దీనినివేసినారు ఈకొత్తపత్తి విత్తనం పేరు "యవాత్ పత్తివిత్తనం" ... ఇంకను దీన్ని వేయనివారున్న ... బాగుండకొని రాయచూరునుండికొనివిత్తనం కొనవచ్చునేమో వీటిఖరీదు, వీటిసేకర్తి ... చేయవలెను ఎకరాకొన్ని వేయగలెను — అనేగా రాలను మళ్ళీ భాగాలగా తెచ్చి తేబాగుంటుంది

గో ప]

అలంపూరువార్తలు

అమీనుమార్పు

మాతాలూకా పోలీసు అమీనుఅయిన శ్రీరంగంగారిని వేరేతాలూకాకు మార్చినారు పాపము వారు వెళ్ళిపోవుచున్నారే అని వారిమిత్రులకు చాలావిచారంకలిగింది మున్సిఫ్‌గారు కొన్ని మాసాలశలవుతీసుకొన్నారు వారిస్థానములో వచ్చినవారు చాలామంచివారు న్యాయస్వభావులు శాంతమూర్తులు నిష్పక్షులు

ఇత్తెహాదు

మా తాలూకాకుగూడా అంజుమనె ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘము వేంచేసినది, అలంపూరులో ఒకశాఖఏర్పాటుఅయినది మా ... వాస్తవ్యులును, యువకులును ఉర్దూసంకలవారును అయినను గామ్నుమహామేద్ ఆనుకొత్తవకీలుగారు ఈఇత్తెహాదుకు అధ్యక్షులైనారు మకీం మహబూబుమియాఅనేవారు కోశాధ్యక్షులైనారు

కరోడిగిరి

ఇదివరలో కరోడిగిరినాకా బస్వాపురంలో ఉండెను కాని ఇప్పుడది టీపుస్థలమైనది నాకాను అలంపూరుకుమార్చినారు, కరోడిగిరి అమీనుగారిప్పుడు తక్కినస్థానికాధికారులతో కలసి ఆనందంగాఉన్నారు బస్వాపురం యథార్థంగా కరోడిగిరికి అయువుపట్టు అలంపూరట్టదికాదు ఈమార్పుచేత ఒకసంవత్సరంలో కరోడిగిశాఖవారు నష్టాన్నిఅనుభవించి బస్వాపురంప్రాముఖ్యాన్ని మరలగుర్తించగలరు.

బాలికలమూతులపై ముద్రలు

ఉపాధ్యాయినియొక్క బోధన కౌశలము

(ఒ-వి)

రాయచర్తి ౧౮-౩-౪౦

ఇచ్చటసుమారు ఒకసంవత్సరముక్రింద యిచ్చటనివాసినియగు నొకబోయమనిషికి అధ్యాపకత్వము లభించినది వచ్చినదాదిపిల్లలకువిద్యాబుద్ధులు గరుపుటలో మహోన్నతాశయముండెనేమో గత ౫-౩-౪౦ ఫ తేది సాయంత్రము ౪ ఘంటలకు బాలికలుబడిలో గోలచేయుచుండిగా తానే పిల్లలకు ఆరపు నెమ్మదించుకొలకు మూతులపై జిగురుచే కాగితములనంటించినది, పిదపపిల్లలు తమతమ తల్లిదండ్రులకీవిషయముతెలియింప వారు మరుసటిదినమునుండి తమపిల్లలను బడికిపంపుటమానుకొనిరి

మిర్యాలగూడెం

ఆర్యసమాజస్థాపన

(ఒ-వి) ౯-౩-౪౦ ఫ

ఈగ్రామమునకు పండితభద్రదేవుగారు (ఆర్యసమాజప్రచారకులు) అరుదెంచి చాలశ్రద్ధతో కృషిసల్పి ఇచ్చటమార్గశిరశు ౩ నాడు ఆర్యసమాజస్థాపనజరిపిరి సభలోదాదాపు ౨౦౦ వందలమంది పాల్గొనిరి సభ ఇచ్చటస్థానికశివాలయములో శ్రీమాన్ జె ఆదినారాయణగుప్తవకీలుగారి యాజమాన్యమున జయప్రదముగాజరిగెను సమాజకార్యనిర్వాహణమునకు ఒకఇల్లుకిరాయకు తీసుకొనైనది సమాజఎన్నికలు

ప్రధాన్ జె ఆదినారాయణగుప్త వకీల్ గారు, ఉపప్రధాన్ జె. హనుమంతరెడ్డిగారు, మంత్రులు వోరుగంటి లచ్చయ్యగుప్త, ఆర్నగిరి రాములుగుప్తగారలు, ఉపమంత్రి సీతారామయ్యగారు కోశాధ్యక్షులు చేదల్లరాములుగుప్తగారు

శ్రీమాన్ పండిత అవధ్ బిహారీలాల్ ఎం ఏ బి యల్ గారి ఆగమనము

సమాజప్రధానిగారి అధిపత్యమున పైపండితులవారు స్థానికమందిరములో రెండుదినములు వైదిక్‌ధర్మమునుగురించి హిందిలో మిగులఆహ్లాదకరముగనుపన్యసించి సభికులందరిని ఆనందపరిచిరి ఇదిగాక వారిచే హవన్ జరుపబడెను పండితులవారు ౯-౩-౧౯౪౦ నల్లగొండవెళ్ళిరి

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ మార్గశిర బ॥ ౫

గురువారము

వార్డు జాగీర్లు

మన హైద్రాబాదులోని జాగీర్దారులు చనిపోయినచో వారి భార్యా శిశువులు చిన్నవారుగా నుండినప్పుడు కాని, లేక జాగీర్దారు పెద్దవాడైనను వృద్ధుడని పించు కొన్నప్పుడుగానీ వారి జాగీర్లను కోర్టు ఆఫ్ వార్డ్సు శాఖక్రిందికి తీసికొని ప్రభుత్వమువారు పరిపాలనచేసి మరల సమర్థులైన వారసులు ఏర్పడిననాడు వారి జాగీర్లను వారికిచ్చివేయుదురు.

౧౩౪౮ వ సంవత్సరపు కోర్టు ఆఫ్ వార్డ్సుయొక్క నివేదిక మాకందినది. నివేదికా కాలములో సంస్థానాలు జాగీరులు, మక్తాలు, చిన్నవి పెద్దవి కలసి ౭౬ వరకు వార్డులో ఉండినవి. అందు ముఖ్యమైనవి శివరాజు బహద్దరు సంస్థానము దాని సంవత్సరాదాయం ౭౧౦౮౮౫ రూ. వనపర్తి దానిఆదాయం ౭౧౯౯౯౫౪ రూ. పాల్వంచ దానిఆదాయం ౫౦౯౫౪౨౫ రూ. సూర్యయ్యాజంగ్ దానిఆదాయం ౩౦౮౨౨౭ రూ. పాపన్నపేట దాని ఆదాయం ౧౨౪౯౮౨ రూ. వీటితోకూడానాగారెడ్డిఎస్టేట్ అనునదొకటి చేరినది. దాని సంవత్సరాదాయం ౩౬౬౯౫ రూ. ఈ యస్టేటులోని అన్నదమ్ములు తగవులాడుకొన్నారు. పెద్దవాడు చిన్నవాన్ని తుపాకితో చంపినాడు. దానికి ఫలితంగా వారి ఎస్టేటు వార్డులో చేరింది.

వార్డులో చేరినజాగీర్లు సహజంగా వార్డులోచేరని జాగీర్లకన్న నూరంతలు మేలని గట్టిగా చెప్పవచ్చును. స్వయంగా జాగీర్దార్లచే పరిపాలింపబడు జాగీర్లలో విద్య ఇంచుమించు సున్న, వైద్యం అంతకన్న అగోచరం. పన్నులు అధికం. మాఫీలంటే జాగీర్దారులకు పట్టరాని కోపం. పోలీసువారు భయంకర స్వరూపులు. న్యాయాధికారులు ఒక్క సంవత్సరపు అతిథులుమాత్రమే. చిల్లర అధికారులకు జాగీర్దారుల నోటిమాటలే అప్పుడప్పుడు శ్రుతితుల్యముగా ఉండును రోడ్లమాటలేదు. ఉంటే ఒకటి జాగీర్దారుగారు హైదరాబాదు నగరానికి మోటారులో పోవుటకై వారి రాజధాని నుండి దగ్గర సర్కారీ రోడ్డువరకు కలిసివుండే వుండును. ఇట్టిస్థితిలో కోర్టు ఆఫ్ వార్డ్సులోని జాగీర్ల రైతులస్థితిని పోల్చిచూచిన నిస్సందేహముగా వార్డు జాగీర్ల రైతులు ధన్యులైనారనవలెను.

ఈ నివేదికా కాలములో వార్డు జాగీర్లలో ౫ లక్షల ౧౧ వేల రూపాయల మాఫీ యిచ్చినారు. అంతకు ముందు సంవత్సరములో ౪ లక్షల ౭౦ వేలు మాఫీ యిచ్చియుండిరి. ఈవార్డు జాగీర్లలో ముఖ్యముపై ౬౧౫ గ్రామాలున్నవని తెల్పినారు అందు ౨౮౯ ఒక్క శివరాజు ఎస్టేటులోనే ఉన్నవి ఈ ౬౧౫ గ్రామాలలో ౫౧ గ్రామాలలో అప్పు తక్కినవాటిలో బందోబస్తు అయినదను సంగతి ప్రశంసాపాత్రం. ఏ జాగీరును కాని బందోబస్తు చేసి సువ్వాయి చేయించి విద్యా వైద్య సౌకర్యములు కలిగించనంతవరకు వార్డు నుండి విడుదలచేయకుండా ఉండవలెనని మే మభిప్రాయపడుచున్నాము.

విద్యావిషయంలో మాత్రము మేము అంతగా కోర్టు ఆఫ్ వార్డ్సువారిని అభినందించజాలము. ౬౧౫ గ్రామాలలో కేవలము ౧౨౪ పాఠశాలలే పెట్టియున్నారు. వీటిమైవ్యయముకూడా తక్కువే ౧ లక్ష ౭౦ వేలలో ౭౦ వేలు సంస్థానాల వార్డులు ౩౬ మంది మాత్రమే చదివే జాగీర్దారు కళాశాలకే వ్యయమగుచున్నది. ౩౬ మందికి ౭౦ వేలు విద్యకుమాత్రమే వ్యయమగుచున్నది!! ఈ జాగీర్దారు కళాశాలలెల్ల ఏనుగువంటిది. ఈ జాగీర్దారులుసర్కారీ హైస్కూళ్ళలోను కళాశాలలలోను చదువుకొనుటమంచిది వారికిసాధారణులతో కలియు అవకాశాలు లేకుంటే ముందుకాలంలో వారు తమ ప్రజలన్లు ప్రేమింపగలరు.

వైద్య సౌకర్యం ౬౧౫ గ్రామాలపైకి, వనపర్తి, చిత్తాపూరు, శివరాజు, పాల్వంచ సంస్థానాలలో మాత్రము ౫ వైద్యాలయాలున్నవని వ్రాసినారు. ౫ యునానీయున్న, ౧ ఆయుర్వేదాలయమున్ను ఉన్నవన్నారు. ౩౦ గ్రామాలకొక వైద్యాలయం చొప్పున ఇంకా ౧౦ ఎక్కువగా వైద్యాలయాలను స్థాపించిన బాగుండునని అభిప్రాయపడుచున్నాము.

వార్డుజాగీర్లలో కొన్ని చెరువుల మరమ్మతును, కొన్ని బంగాల నిర్మాణమును చేసినామని తెలిపినారు. మరియు ఒండు రెండు తావుల పాఠశాలలకై చిన్న ఆలయములను నిర్మించినామని తెలిపినారు. మొత్తముపై వార్డుజాగీర్ల నివేదిక తృప్తికరముగా ఉన్నది.

జనపరిగణన ఉద్యోగుల వర్తనము

ప్రభుత్వమువారి క్రొత్త గస్తి

హైదరాబాదు-దక్కను, బహమను ౬

ప్రభుత్వమువారి జరీదాలో జనపరిగణనశాఖ నుండి గస్తినిషాన్ ౨౦ తేది ౧౩ ... ౧౩౫౦ నాడీ క్రిందివిధముగా వెలువడినది -

ఈశాఖనుండి జనాభా లెక్కలను వ్రాయుటకు గస్తీలు ఆజ్ఞలు వెలువడియున్నవి వాటియుక్తి ప్రాయము ప్రజలకు వారి ధారణకు ... ఇబ్బందులు కలుగకు ... కొర్కెములన వారిచేతనుండి ... జనపరిగణన ఉద్దేశ్యములు, నిబంధనలు, తెలియనిచో వారు తాము చేయవలసినపనులను ... వారితో మాటలాడ ... పరియు అవసరముగా ... జనాభా లెక్కలు ... ప్రజలనుండి ఏ... తులు ... చూచుకొనవలెను.

బయటినుండి ప్రధాన న్యాయమూర్తి వస్తే

హైద్రాబాదు హైకోర్టు వకీళ్ల ఆలోచన

హైద్రాబాదు హైకోర్టువకీలుసంఘపు కార్యనిర్వాహకవర్గమువారు పండిత్ అంబాదాసు రావుగారి అధ్యక్షతలో ఒకసభచేసి యీక్రింది విసంగా చర్చచేసినారనిసంగతి తెలిసినది.-"బయటినుండి రాష్ట్రేతరుడైన ప్రధాన న్యాయమూర్తిని ప్రభుత్వంవారు నియామకంచేస్తే అతడు తనపదవినిస్వీకరించిననాడు మే మెవ్వరమున్నూ అతనికి స్వాగతంఇచ్చేవారము కాము"

ఈచర్చపై చాలాసేపు వాదము జరిగినతర్వాత దీనిని సర్వసభ్యులసభలో ప్రవేశపెట్టి తుది నిర్ణయం చేయవలసిందని తీర్మానించినారు.

తహశీలుదారుల మార్పులు

౧. మౌల్వీఅబ్దుల్ జబ్బార్ షరీఫుగారిని ఉమ్రాబాదు తాలూకానుండి వరంగల్ మదదుగారీమాల్ కు

౨. మౌల్వీ హబీబుల్లాకాజిమీగారిని వరంగల్ మదదుగారీమాలునుంచి ఇల్లందుతాలూకాకు.

3. మౌల్వీసయ్యదు అలీమహమ్మదుఆగామీరుగారిని తాలూకాఇల్లందునుంచి మిరియాలగూడము తాలూకాకు.

౪ మౌల్వీ సయ్యదు గులాముమొయినుద్దీను ఖాదరీగారిని సిద్ధిపేట తాలూకానుండి మహదేవపురంతాలూకాకు.

౫. మౌల్వీ అహమ్మదుమొయినుద్దీను తహశీలుదారుగారిని మిరియాలగూడెమునుంచి నల్లగొండ జిల్లామదదుగారీమాల్ కు

౬. మౌల్వీమీరుఅన్వర్ అలీషా గారిని నల్లగొండజిల్లామదదుగారీనుంచి ఉస్మానాబాదు జిల్లామాల్ మదదుగారీకి

౭ మౌల్వీమీర్ సాదతుహుసేన్ గారిని తుల్జాపూరుతాలూకానుండి సిద్ధిపేటతాలూకాకు.

౮. మౌల్వీసయ్యదుషాఅలీనవాజ్ గారిని తూరుతాలూకానుండి తాలూకా కిన్వటుకు.

౯. మౌల్వీమియాఅబ్దుల్ హఫీజుగారిని తాలూకాకిన్వటునుండి వరంగల్ లోకల్ ఫండు మజ్లిస్ మోతమద్ పదవికి

౧౦. మౌల్వీసయ్యదుఅహ్సనుహుసేన్ తహశీలుదారుగారిని మాల్ మదదుగారీ ఉస్మానాబాదునుండి లాతూరుతాలూకాకు.

౧౧. మౌల్వీసయ్యదుసుజాదుహుసేన్ గారిని మొల్గుతాలూకానుంచి మాన్వితాలూకాకు.

౧౨ మౌల్వీసయ్యదుఅబ్దుల్ గఫార్ బి ఏ. గారిని దేవదుర్గముతాలూకానుంచి తుల్జాపురము తాలూకాకు.

౧౩. మౌల్వీసయ్యదుసుజాదుహుసేన్ రజాఖ్ గారిని అహమ్మదుపురమునుండి తాలూకా కిష్టగీకు.

౧౪. మిస్టర్ చందుసాపకేలుగారిని కిష్టగీనుండి నల్లగొండ తాలూకాకు.

౧౫. మౌల్వీసయ్యదుఅబ్దుల్ వహాబుగారిని తాలూకాసెలంగనుండి అహమదుపురము తాలూకాకు

౧౬. మౌల్వీ సయ్యదుఅహమదువనుఅద్దీను గారిని షోరాపురము తాలూకానుండి సేడము తాలూకాకు

౧౭ మిస్టర్ ఆనంతరామయ్యగారిని సేడము తాలూకానుంచి షోరాపురము తాలూకాకు

౧౮. మౌల్వీఖలీలుఅద్దీనుఅహమదు గారిని తాలూకా ఉస్మానాబాదునుండి లింగసూగూరుకు

కరపత్రనిషేధము

హైద్రాబాదు (దక్కన్) బహమన్ ౫.

... ప్రకటించియుండిన ... బాధ్యతాయుత ప్రభుత్వంకావాలె. ప్రస్తుతనిరంకుశత్వంపోవాలె" అను అర్థమిచ్చు కరపత్రమేదో నిషిద్ధమైనదని తెలియవచ్చుచున్నది

పురపాలకసంఘ సమావేశము

మీటరు (నీటిపన్ను) ఏర్పాటునుగూర్చి చర్చ

అహ్సన్ గారు సభలోనుండిలేచిపోవుట

హైదరాబాదు-దక్కన్, ౧౩-౩-౫౦

నేటిపురపాలకసంఘుసమావేశమునుచూచుటకు జనులుగుంపులుగావచ్చిరి- మీటరువిషయమును గురించి కట్టుసంపాదకులకొరకై గులాముఅహమదుసఖాన్ గారి సవరణనుఅంగీకరించుటకును, దానిపైఅభిప్రాయముతీసుకొనుటకును అనుజ్ఞ దొరకకపోయెను- అందుపైవట్టుసంపాదకులు తమప్రతిపాదననుపసంహరించుకొనుచు ఈవిధముగాచెప్పిరి- మీటరుకలవకలిగిన అశాంతినిసంఘముందు అపుడలచేయదలచియుంటిని నేనుతుదివరకుప్రయత్నముచేసియుంటిని ప్రస్తుతకార్యవిధానమునుబట్టి యీవిషయముసమాప్తిచెందునసిలోచను దీని పర్యవసానమునేను గ్రహించుటచే నాప్రతిపాదనముపసంహరించుకొనుచున్నాను- ఒకవేళ పట్టణవాసులుతమఅసమ్మతితెలుపుటకు అవసరమగు పద్ధతులనవలంబించుచో దీనిబాధ్యతప్రభుత్వసభ్యులపైనుండగలదు ఇట్లుచెప్పి కట్టుసంపాదకులుసమావేశమునుండి బయటకువెళ్ళిపోయినారు మిస్టరు అహ్సన్ కూడ అసమ్మతితో బయటికివెళ్ళిపోయినారు- తుదకుచర్చానంతరము ఈక్రింది తీర్మానంకావించబడెను-

"పురపాలకసంఘమువారు ప్రస్తుతమునుంచి నీటిసప్లయివిషయములో కాలపరిమితిమేర్పాటు చేసి, మరియుప్రాతఇండ్లలో ... ట్టములపై మీటరుపెట్టిపన్నువేసెదరనువిషయము ఆలోచనచేయగలరు- మంచినీటిసప్లయిశాఖ యేకారణములపైయిట్లుజియిచ్చినదో కనుకొనగలరు- ప్రభుత్వమువారు పురపాలకసంఘముయొక్క పూర్తియభిప్రాయముకనుగొనువరకు ఈచట్టమును జారీచేయవలదు-"

రా॥ బ॥ వెంకటరామారెడ్డిగారు

హైదరాబాదు(దక్కన్), బహమన్ ౭

రాజాబహద్దరు వెంకటరామారెడ్డి గారికి కొద్దిగా అస్వస్థత యుండినందున మద్రాసులో మూడువారాలపాటు ఉండివచ్చుటకు వెళ్లియున్నారు-

తాడికొండ

శివరాజాబహద్దరుజాగీరు

రైతులవిజ్ఞప్తి

౯ బహమను ౧౩౫౦ మహమ్మదుహుసేనుపల్లి పరిసరగ్రామాలలోని రైతులు ఒకమహజరు సిద్ధపరచిరి. అందలిముఖ్యవిషయములు ఏమనగా మ-ఘ-వ-నిజాంప్రభువు గారిసిల్వరుజూబిలీసందర్భములో ౧౩౪౩ ఫసలీతుది వరకున్నపన్నుల బాకీలు మాఫీలుఇచ్చియుండిరి. కాని ఆట్టిమాఫీలవల్ల శ్రీవారిజాగీరురైతులముమ్రేము లాభము పొందజాలమైతిమి. కనుక అవిమాకుకూడ దొరకవలెననికోరిరి. యీమహజరు నాము శ్రీరాజాసర్కరక బహద్దరువారి సన్నిధిలోఉంచిరి అందుపై వారు ౧౩౪౩ ఫ తుదివరకు ఎంతబాకీఉన్నదని క్రిందిఅధికారులను విచారించినారు. అట్టిమాఫీలవల్ల మేముందరమును తప్పకలాభముపొందిసంతోషపడగలమని దృఢముగా తలంచుచున్నాము.

యుద్ధప్రతికూలం చేసిన వారు

ఖమ్మంలోని ౫గురి యువకులపై యుద్ధప్రతికూల ప్రచారం చేసినారని స్పెషల్ మెజస్ట్రేటువద్ద నగరంలో విచారణ జరుగుచున్నది. ఇప్పుడు వకీళ్ళ వాదము జరుగుచున్నది నిందితులపక్షాన మన్. కే. రావుగారు వాదించుచున్నారు.

హాసమయమున చాల పెద్ద జనసమూహము అచట సమావేశమై యుండెను- వీరికి ౯ నెలలు కఠినశిక్ష ౩౦౦రూపాయల జుర్మానా అదిచెల్లించనిచో మరిమూడునెలలు కఠిన శిక్ష విధించబడెను.

ఆంధ్రసత్యాగ్రహులు

శ్రీ వి.వి. గుప్త ఎం,యల్,ఏ. గారు డిసెంబరు ౧౨వతేది ఉదయం ఎలమంచిలిలో సత్యాగ్రహముచేసిరి. పోలీసు డిప్యూటీసూపరెంటుగారు గుప్తగారిని అరెస్టు గావించితిమని చెప్పి తమకారులో పోలీసుస్టేషనుకు గొంపోయిరి. సబ్ కలెక్టరువారు ౬ నెలలువిడిఖైదు బి. క్లాసు శిక్షనొసంగిరి.

చిత్తూరుజిల్లాబోర్డుఅధ్యక్షుడును, మద్రాసు అసెంబ్లీసభ్యుడునుఅయిన టి.యన్. రామకృష్ణారెడ్డిగారు డిసెంబరు ౧౨వతేది మిట్టమధ్యాహ్నమప్పుడు అనేకమందిప్రజల సమక్షమున పంచాయతీబోర్డుకార్యాలయమునందు యుద్ధవ్యతిరేకపు మాటలు పలుమారుపలికి సత్యాగ్రహము చేసిరి. జిల్లాపోలీసుసూపరింటెండెంటు శ్రీరెడ్డిగారిని అరెస్టుచేసి మదనపల్లి సబ్ కలెక్టరు, జాయింటు మేజస్ట్రేటుఅయిన శేషాద్రి ఐ. సి. యస్. గారి యెదుటహాజరుపెట్టిరి. వారికి ఆరునెలలసాధారణ ఖైదుశిక్షవిధించబడినది.ఏక్లాసుసౌకర్యముఇచ్చిరి

మదరాసుశాసనసభ్యులు, విజయనగరం కాంగ్రెసుకార్యాలయం మాజీ కార్యదర్శియగు శ్రీ అల్లుజోగినాయుడు గారు ౧౨వతేదిమధ్యాహ్నం ౧౨౫౦కు సత్యాగ్రహముచేసిరి. శ్రీనాయుడుగారిని అరెస్టుగావించి శృంగవరపుకోట తా॥ జమ్మాదేవపేట బంగళాకుగొనిపోగా అచ్చట మకాంవున్న సబుడివిజనల్ మేజస్ట్రేటుగారు విచారణచేసి ౧సంవత్సరము శిక్షవిధించిరి. బి,క్లాసు ఇచ్చిరి.

మద్రాసుశాసనసభ్యుడగు శిఖండ్రవెంకటరెడ్డిగారు డిశంబరు ౯వతేదిన ఆత్మకూరులో సత్యాగ్రహమొనర్చిరి- వారినప్పుడేఅరెస్టుచేసిరి- వారిని ౯ నెలలకఠినశిక్ష, ౭౫౦రూపాయిలుజర్మానాను మేజస్ట్రేటుగారువిధించిరి- జరిమానాచెల్లించనిచో మరిఆరునెలలు శిక్షఅనుభవింపవలయునని తీర్పు చేయబడెను- బి-క్లాసుసౌకర్యాలు ఇవ్వబడెను జ్వరముతోనున్న భార్యనుచూచుటకు అనుమతిఇవ్వవలయునని నిందితుడుకోరెను గాని మేజస్ట్రేటుఅందులకు అంగీకరింపలేదు-

డిశంబరు ౯వతేదిన ఉదయమురామచంద్రపురములో సత్యాగ్రహముగావించిన శ్రీమోరివసుబ్బారావు ఎమ్-ఎల్-ఏ, గారికి ౧౧గంటలకు రాజమహేంద్రవరము సందలిజాయింటుమేజస్ట్రేటు ౧సంవత్సరము విడిఖైదు, ౧౦౦౦ రూపాయల జరిమానాలేకమరి౬నెలలు శిక్షవిధించిరి, "ఏ" తరగతినిచ్చిరి.

చోడవరము డిశంబరు ౯వతేదిరాత్రిశ్రీడి-వి-రామస్వామి పంతులుగారు బి,ఎ. బి,ఎల్, ఎం, ఎల్,సి, దయచేసిరి- ౯ గంటలకు నిశబ్దముగానున్న జనముగుండాపంతులుగారువేదికమీదికి వెళ్లి యుద్ధప్రతికూలకేకలువేసిరి- అచ్చటనున్నపోలీసుఅధికారులుతహసీలుదారు పంతులుగారిని అరెస్టుచేసికారులో తాలూకాకచ్చేరికితీసికొనిపోయిరి,

శ్రీమొసలికంటి తిరుమలరావు, ఎం,ఎల్.ఏ (సెంట్రలు) గారికి పెద్దాపురము డిప్యూటీకలక్టరుగారు ౧౨మాసములు కఠినశిక్ష. ౨౦౦ రూపాయిల జరిమానా,లేక ౬మాసములుకఠిన శిక్షవిధించుచుతీర్పుచెప్పిరి. బి క్లాసునొసగిరి.

డిసెంబరు ౧౦వతేదిన సుప్రసిద్ధగ్రంధకర్తయగు శ్రీఆత్మకూరి గోవిందాచార్యులుగారు (ఎం ఎల్ సి. ఓప్పురలో ౫౦౦ మందిప్రజల యెదుట ఆంగ్లములోను తెలుగులోను యుద్ధప్రతికూలవాకు కేకలువేసిరి. పోలీసుఅధికారులు ఆచారిగారిని అరెస్టుచేసి భీమవరము సబుడివిజనల్ మేజస్ట్రేటుయెదుటహాజరుపెట్టిరి.

మదరాసు అసెంబ్లీసభ్యులగు దంతు నారాయణరాజుగారు: డిసెంబరు౧౪వతేది సాయంకాలం భీమవరంలో పబ్లిక గ్రంథాలయం ఎదుట సత్యాగ్రహంచేయగా అరెస్టుచేయబడిరి. డివిజనలు మేజస్ట్రేటుగారు విచారించి ౬ నెలల కఠిన శిక్ష రూ-౨౦౦ జర్మానా, అదియివ్వనిచో ౩నెలలు కఠినశిక్షవిధించి బి. తరగతి ఒసంగిరి.

పి. ఎస్. కుమారస్వామిరాజాగారు ఎం. ఎల్ ఎ రాజపాళెంలో సత్యాగ్రహంచేసినందున అరెస్టుచేయబడి నేడు, శివకాశిజాయింటు మేజస్ట్రేటు గారిచే ౯ నెలలు కఠిన శిక్ష రూ.౩౦౦ జుర్మానా. అదియివ్వనిచో: 3 నెలలు ఖైదుకు విధింపబడిరి. బి-తరగతి ఒసంగబడిరి

చొక్కలింగం ఎం.ఎల్ ఏ. గారు ౧౨వతేదిన సత్యాగ్రహమున్నకై అరెస్టు చేయబడినవారు, ౧౪వతేదిన టెంకాశిలో మేజస్ట్రేటు గారిచే ౯నెలలుకఠినశిక్ష రూ-౧౦౦౦జుర్మానా, అదియివ్వనిచో, ౩నెలలు ఖైదు విధించబడిరి. ఏ. తరగతి ఒసంగిరి

మాజీ మదరాసు ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శియగు బి.ఎస్. మూర్తిగారు ౧౫ తేదికాకినాడలో యుద్ధప్రతికూలవాక్యములను బిగ్గరగానుచ్చరించుచు సత్యాగ్రహమొనర్చిరి. పిఠాపురం సర్కిలుఇన్స్పెక్టరు గారు మూర్తిగారిని వెంటనే అరెస్టుచేసి తీసుకొనివెళ్ళిరి. సత్యాగ్ర

కాంగ్రెసు సత్యాగ్రహము

పూనాలో డా॥ మిస్ తారాబాయి జోగ్లేకరు గారు డిసెంబరు ౧౭వ తేదీన రెండవసారి సత్యాగ్రహంచేసి నేడుదయం వారపుర్ములో అరెస్టుచేయబడెను. వీరికి రెండుతోజాల విడిశిక్షయు రూ౨౦౦ జర్మానా, లేనిచో ౩ నెలలశిక్షవిధించబడెను.

మంగళవారంనాడు యీమె సత్యాగ్రహమునకై రూ ౨౦౦ జరిమానా విధించబడి. అది యివ్వనితరుణ ౩నెలలశిక్ష విధించబడెను. కాని ఎవరో తెలియనివారు జరిమానా చెల్లించినందున ఆమె విడుదలచేయబడెను ఇపుడు మరల అరెస్టయ్యెను.

పంజాబు అసెంబ్లీయందు కాంగ్రెసు పార్టీ డిప్యూటీ నాయకునకు చౌదరి కృష్ణగోపాలు గారు డిసెంబరు ౧౭వ తేదిన సెయింట్ కోర్టునందు ౨సం॥ కఠినశిక్ష విధించబడిరి.

శివదాసుగారు. ఎం-ఎల్-ఎ-రాష్ట్ర హరిజన సంఘాధ్యక్షులు ౧౭వ తేదిన అరెస్టుచేయబడిరి:- వీరు ఆరంగునందు బహిరంగసభలో యుద్ధప్రతికూలప్రచారం చేసిరి.

శ్రీమతి రుక్మిణి ఖోర్డెగారు (మల్కాపూరు). పి.డి.జాతవు ఎం-ఎల్-ఎ-గారు (సోని) కూడ సత్యాగ్రహంచేసిరి.

కండేఖరుగారు ఎం-ఎల్-ఏ- (నాగపూరు హరిజను) చంద్యారాలో ౧౧వ తేదిన ఉపన్యసించినందుకు జిల్లామేజస్ట్రేటు గారిచే హెచ్చరింపబడిరి.

జిల్లాబోర్డు అధ్యక్షులు సుకులాల్ సింగుగారు ఎం-ఎల్-ఎ. గిరిడీయందు సత్యాగ్రహ మొనరించినందుకు ౧సం॥ కఠినశిక్ష, రూ ౫౦ జరిమానా, తప్పినచో ౫౦దినములు శిక్ష విధించబడిరి:

శ్రీమతి సరస్వతీదేవి ఎం-ఎల్-ఏ-గారు బాగల్పూరులో సత్యాగ్రహంచేసిన. మను ౧సం॥ విడిశిక్షయు విధించబడెను.

బెంగాలురాష్ట్ర కాంగ్రెసు సంఘ కోశాధికారి కమలకృష్ణరాయి యం-యల్-ఏ- గారు సోనముఖయందు సత్యాగ్రహం చేసినందుకు ౬ నెలలు విడిశిక్షయువిధించబడిరి- ఏ,తరగతి ఒసంగబడెను.

డా॥ సురేశచంద్ర బెనర్జీగారు ఎం-ఎల్-ఏ బెల్గాచియావీధులగుండ నడచిపోవుచు. వెంట వచ్చినవారంచరిక యుద్ధప్రతికూలప్రబోధము రెండవసారిచేసిరి-వీరు అఖిలభారత కార్మికసంఘాధ్యక్షులు అరెస్టు చేయబడలేదు.

జగత్ నారాయణలాలు గారు (అదివరకు పార్లమెంటరీకార్యదర్శులు) దినాపూరునందు ౧౮సం॥ కఠినశిక్ష విధింపబడిరి. ఏ. తరగతి ఒసంగబడెను—

రఫీఅహమదు కిద్వాయిగారు (సంయుక్తరాష్ట్రముల అక్టింగ్ ప్రధాని. ౧౭వతేదీ తమయింటివద్ద అరెస్టుచేయబడిరి-

నల్లూరు ఎం—ఎల్—ఎ—లు ౧ ఎం.ఎల్. సీ యిసుపురు అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులను, శ్రీమతి సుచేతకృపాలిని గారును నేడు శిక్షింపబడిరి- శ్రీమతి సుచేతకు ౧సం॥విడిశిక్షయు రూ ౧౦౦జుర్మానా. అయ్యివనిచో ౧ నెలల శిక్షయు విధింపబడెను.

మహేశదత్త హరనాథప్రసాదు ఎం-ఎల్-ఏ. (హరిజను) గారికి ౬నెలలు కఠినశిక్ష బి తరగతి ఒసంగబడెను.

పండిత ప్రజాపతిమిశ్రా గారు అదివరకుప్రధాన గ్రామపునరుద్ధరణ ఆఫీసరు) సత్యాగ్రహం చేసినందుకు ౧సం॥ కఠినశిక్ష విధించబడిరి—

నానాజీభాయిగారు (అకోలా) రహాసావు విడిశిక్షయు విధించబడెను-

గౌహతి, డిశంబరు౧౩

పూర్వం అసాము ఆదాయశాఖ మంత్రియు అఖిలభారత కాంగ్రెసుకమిటీసభ్యుడునుఅయిన ఫక్రుద్దీనుఅలీఅహమదు గారు గోగ్రపడాలో యుద్ధవ్యతిరేకపు కేకలువేసి, సత్యాగ్రహంచేసెను వారిని ౧౩వతేది రాజకుగంటలకు అరెస్టుచేసిరి—

అసాం అసెంబ్లీ సభ్యుడును అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యుడునుఅయిన విష్ణురాం మేధీగారు హాజోలో సత్యాగ్రహమొనర్చగా అరెస్టుచేసిరి- వారికి ఒకసంవత్సరం శిక్ష విధింపబడెను- ఏ-క్లాసు ఇవ్వబడెను—

సత్యాగ్రహముచేస్తామని తెలియజేసినవారిదరఘువంశనారాయణసింగు ౦ యల్.ఏ. గారిని ౧౧వ తేది అహోరాగ్రామములో వారి నివాసము వద్ద అరెస్టుచేసిరి

సంయుక్తరాష్ట్ర అసెంబ్లీ సభ్యులైన హరిలాల్ గారికి ౧౩వతేదీ ౧సంవత్సరము విడిశిక్షయు విధింపబడినది బి క్లాసు సిఫారసుచేయబడినది

హుబ్లీలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులును. ధార్వారుజిల్లాబోర్డు అధ్యక్షులునైన వి- పాటిల్ గారు ౧౫వతేదిరాత్రి ౯ గంటలకు సత్యాగ్రహముచేసెదనని జిల్లామేజిస్ట్రేటుకు తెలుపగా సాయంత్రము ఏడుగంటలకేవారినిహరిజనాశ్రయములో వారినివారుకద్ద అరెస్టుచేసి, ధార్వారుకుతీసుకొనిపోయిరి-

కేంద్రఅసెంబ్లీసభ్యుడైన సేటు శివదాస్ డాగా. ౧౫వతేది అరంగలో అరెస్టుచేయబడెను- ౧౬వ తేదీ వారికి ౯ నెలలవిడిశిక్షయు రు. ౨౦౦ జుర్మానా, లేనిచో మరిరెండునెలల విడిశిక్షయు విధింపబడెను-

సియోనీ జిల్లాకౌన్సిల [బోర్డు] అధ్యక్షుడును సి-పి- అసెంబ్లీసభ్యుడునుఅయిన ప-డి-జావార్ గారికి ౬ నెలలకఠినశిక్షయు విధింపబడెను-

బుల్డానాజిల్లాలో మొదటి స్త్రీ సత్యాగ్రహి అయిన శ్రీమతి రుక్మిణిబాయిఖోర్డేగారికి ౫౦రూ జుర్మానా,లేనిచో ౩నెలలవిడిశిక్షయువిధింపబడెను.

భాగల్పూరుజిల్లాలో సత్యాగ్రహసందర్భమున బీహారుఅసెంబ్లీసభ్యులైన నారికిశోరప్రసాదు. రాజేంద్రమిశ్ర, శివలాల్ ఝా.శివదారిసింగుగార్లను నేరస్థులుగానిర్ణయించి, మిశ్రా గారికి ఒకసంవత్సరం సులభశిక్షయున్నూ, తక్కినముగ్గురికి ౧ సంవత్సరం కఠినశిక్షయున్నూ విధించబడినది ప్రసాద్ మిశ్రా గారలకు ఏక్లాసున్నూ, తక్కిన ఇద్దరికి బీక్లాసున్నూ ఇచ్చిరి.

సాహాబాదు జిల్లాలోని పిర్రొగామంలోయుద్ధవ్యతిరేకపుకేకలు వేసినందుకు డిసెంబరు ౧౦వ అరెస్టుచేయబడిన మాజీపార్లమెంటరీ కార్యదర్శి జగజీవన్‌రాంగారికి ౧౨వ తేదిన ఆరాలో ఒకసంవత్సరం కఠినశిక్షయు విధింపబడినది వారిని ఏక్లాసులోనుంచిరి

అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులైన మదనమోహన ఉపాధ్యాయ గారికి ఒక్కొక్క నేరమునకు ఒకసంవత్సరముచొప్పున విడిశిక్షయు, రెండుశిక్షలుకలిసి నడిచేటట్లు విధించబడినవి

కచ్వాగ్రామంలో పెద్దజనసమూహముయెదుట యుద్ధవ్యతిరేకపుకేకలువేసినందుకుగాను విశ్వనాథప్రసాద్,యం యల్.ఎ గారిని అరెస్టుచేసిరి.

సంయుక్తరాష్ట్రపు లెజిస్లేటివు కౌన్సిలుసభ్యులు పండితరమాకాంతమాలవ్యాగారిని దేశరక్షణనిబంధనలక్రింద వారినివాసమువద్ద అరెస్టుచేసిరి రేపుసత్యాగ్రహము చేస్తామని జిల్లామేజిస్ట్రేటుకు తెలిపారు.

బెనారస్‌లో రెండవసత్యాగ్రహిఅయిన కమలాపతిత్రిపాఠీగారు సత్యాగ్రహముచేయతలపెట్టగా, వారిని ౧౩వతేదిఅరెస్టుచేసిరి

పహరుద్దీను గారికి గౌహాతిజెయిలులో మేజస్ట్రేటుబర్డోలాయిగారు ౧సం॥విడిశిక్షయు విధించబడెరి. ఏ. తరగతి ఒసంగిరి

గోవిందప్రధాను ఎం.ఎల్ ఎ.గారు (గంజాం జిల్లాబోర్డుఅధ్యక్షులు) ౧౨వతేదీ అస్కాంలో అరెస్టుచేయబడిరి. ౧౦౦మూరు సబుడివిజనలు మేజస్ట్రేటు ఎం.కే.ఘోషు గారు విచారించి ౧ సం॥ విడిశిక్షయు, రూ౧౦౦జుర్మానా. అది యివ్వనిచో 3 నెలలు శిక్షవిధించిరి.

అబ్దుల్ హకీంగారు (సం॥రాష్ట్రఅసెంబ్లీ నో డిప్యూటీస్పీకరు) యుద్ధ ప్రతికూలోపన్యాసమునకు ౧౩వ తేదిబస్తీయందుఅరెస్టుచేయబడిరి

కుధ శ్రీమతిప్రకాశవతి. ఎం.ఎల్.ఎ గారు ౬ నెలలువిడిశిక్షయు, బి-తరగతి ఒసంగబడెను.

గ్రామోద్యోగి రాజీనామా

నంద్యాల, డిశంబరు ౧౩

ప్రభుత్వమువారి ప్రస్తుతసర్క్యులరు విధానమును నిరసించుచుఅంగుకూ సమ్మతసూచకముగా శిరువెళ్ళ గ్రామమేజస్ట్రేటు ఉద్యోగమునకు అధికారస్థవాస్తవ్యులగు శ్రీయుత సోముల సుబ్బారెడ్డిగారు రాజీనామను జిల్లా కలెక్టరుగారికి బంపియున్నారు

ఆంధ్రదేశమునుండి ౫౦౦౦ మంది సత్యాగ్రహులు

ఏలూరు, డిశంబరు ౧౬

"ప్రస్తుతము ఆంధ్రజిల్లాలనుండి ఇప్పటికే ౫౦౦౦మంది తమ్ము సత్యాగ్రహ మొనర్పనీయవలసినదని కోరుచు ప్రమాణపత్రముల నాంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యాలయమునకు పంపిరి. ఇదికాక ప్రతిదినము పోస్టులో ౫౦ మొదలు ౧౦౦వరకూ క్రొత్తప్రమాణపత్రములు వచ్చుచున్నవి" అని ఏలూరులో డిసెంబరు ౧౬వ తేదిసాయంకాలము ఏలూరు ప॥ కాంగ్రెసుసంఘమువారి ఆధ్వర్యమున ఏర్పాటుచేయబడిన బహిరంగసభలో నుపన్యసించుచు శ్రీ కళావెంకట్రావుగారు (ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి) చెప్పిరి

సుమారు ౫౦పేర్లుగల ప్రథమసత్యాగ్రహుల జాబితా ఈ నెల ౧౯లో అఖరైపోవుననియు, ఆ ప్రధానసభ్యులలో, నల్గురిమినహా అందరూ అప్పటికే సత్యాగ్రహ మొనర్చియుందురనియు, రెండవసత్యాగ్రహముజాబితా ౧౦౦౦మందిపేర్లు గలదానిని తీసికొని మహాత్మునిసమ్మతికొరకు తాను ౧౫వ తేదిన వర్ధా వెళ్ళనున్నానినియు చెప్పిరి.

గోలకొండడైరీలు

మా డైరీలు ప్రకటించిన ౧౫ దినాలలోనే అన్ని అయిపోయెను. ఇంకా నేటివరకుకూడా డైరీలుపంపండని వ్రాస్తున్నారు. అభిలాషులు మరి ఆరునెలలు నిలిస్తే ముందుసంవత్సరం వెలువడుతుంది. ఈ ౧౩౫౦ ఫసలీ డైరీలకై ఎవ్వరును వ్రాయవద్దండి అని మళ్ళీ తెలుపుకొనవలసి వచ్చింది.

సత్యాగ్రహం,కాంగ్రెసేతరులుచేరు అవకాశం

మౌలానా ఆజాదుగారి సూచన

అలహాబాదు డిశంబరు ౧౬

నేడు సాయంత్రం బహిరంగసభలో ఉపన్యసించుచు ప్రస్తుతరకం సత్యాగ్రహము ప్రాంతీయ మండలికికూడ వ్యాపించిన తర్వాత మహాత్మా గాంధీ గారు విధించినపరతులకు లోబడగలమని మాటయిచ్చి ఆమోదానికి తమ పేర్లను పంపిన పాపలా కాంగ్రెసుసభ్యులను సత్యాగ్రహ మొనర్పనిచ్చుటయే తర్వాతి మెట్టుఅని రాష్ట్రపతి మౌలానా ఆజాదుగారు చెప్పిరి. కాంగ్రెసు వ్యవహారమును తమదిగాభావించి, గాంధి గారిషరతులకు అంగీకరించి, తమపేర్లను ఆమోదానికిపంపిన కాంగ్రెసేతరులనుకూడ సత్యాగ్రహముచేయనిత్తూనికూడ వారు చెప్పిరి. క్రమశిక్షణ, ఐకమత్యముకలిగి పనిచేయుటకు ఈనియమములు అవసరమని మౌలానా గారన్నారు.

పంజాబులో సత్యాగ్రహమునకు మరల గాంధిజీ అనుజ్ఞ

పంజాబులో సత్యాగ్రహమును మరల తన పర్యవేక్షణక్రింద సాగించవచ్చునని గాంధిమహాత్ముడు తెలిపినారు, ఈసారిఏర్పరచిన క్రొత్త పద్ధతి ప్రకారము మొదట అసెంబ్లీ సభ్యులగు వారికి మాత్రమే సత్యాగ్రహము చేయగలరు, వారు సత్యాగ్రహము చేయుటకు అనుమతినిచ్చుచు అంగీకారము తెలుపుసందేశము వారికి గాంధిగారినుండి చేరెను.

పత్రికాస్వీకారము

దక్కన్ ప్రభాత

ఇది కర్ణాటకభాషలో వెలువడు వారపత్రిక. రాయచూరునుండి శ్రీయుత వి. రాచోటయ్యగారు దీనిని ప్రచురించుచున్నారు. మొదటిసంచిక ౯-౧౧-౪౦నాడు వెలువడినది. ౧౬పుటలు కలవు. ఇందు శ్రీప్రభువుగారి రాయచూరు తాలూక్దారు, గుల్బర్గాసు బేదారు హిందూపత్రిక సంపాదకులు సర్ అక్బర్ హైదరీ మున్నగువారిపటాలకలవు చాలామంది గొప్పవారు పంపిన సందేశాలు ప్రకటించినారు. రాచోటయ్యగారు ఉదారులు సాంతముద్రణాలయం కలవారు. కర్ణాటకమేకాక తెలుగు బాగా తెలిసినవారు. కన్నడములో వార్తాపత్రికలేని లోపాన్ని వీరు తీర్చినారు. దీనిని వీరు అధికమైన సమర్థతతో నడుపుటకు బద్ధులు. దీనిని పోషించుటకన్నడుల ధర్మమైయున్నది. ఇందు వార్తలకన్న వ్యాఖ్యలకే యెక్కువప్రాముఖ్యత నివ్వవలెను. ౧౬పుటలుగా ఉండుట భావ్యము. పత్రికచందా ౩రూపాయీలు ఈపత్రికకు భాగ్యాభివృద్ధి చిరాయుష్యమును మేము మనసార కోరుచున్నాము

కాంగ్రెసు సత్యాగ్రహోద్యమ వినోద ఘట్టాలు

శ్రీ సత్యమూర్తిగారి సత్యాగ్రహము కథ

డిసెంబరు ౧౦వ తేది ఉదయం ౧౦ గంటలకు శ్రీ సత్యమూర్తిగారింటికి పెక్కుమంది మిత్రులు విద్యార్థులు విచ్చేసిరి. ౧౧-౩౦ గంటలకు శ్రీ సత్యమూర్తిగారు భోజనమొనర్చి యథావిధిగ గంధము, కుంకుమబొట్టును, దుస్తులనుధరించి బయటకువచ్చునప్పటికి అనేక సంస్థలతరఫున వారికి పుష్పమాలలు సమర్పింపబడెను. ఆదండలతోనే వారు తమ దాబాపైకి పోయి బయటనున్న వారికందరికి ఒకసారి కనిపించిరి. తరువాత ౧౨ గంటలకు ఇంటిదగ్గర ఇందులకు ప్రత్యేకముగ నిర్మింపబడిన వేదిక నెక్కి హస్తద్వయమును జోడించి "బ్రిటిషు ప్రభుత్వము భారతదేశమునకు స్వాతంత్ర్యము నొసంగక, భారతదేశమును యుద్ధమునందు దింపినది గావునను, జాతీయ ప్రభుత్వమును నిరాకరించినది గావునను భారతీయులు బ్రిటిషు యుద్ధయత్నములకు తోడ్పడరాదని, తాము అరెస్టునకు సిద్ధముగా నుంటిమని చెప్పగా మైలాపూర్ డివిజను ఇనిస్పెక్టరు సయ్యదుగారు అరెస్టుచేసి ఎగ్మూరుకోర్టునకు తీసుకొనిపోయిరి. వారివెనుక రెండుకార్లలో వారిసామాను, నేతి డబ్బాలు, కాయగూరలు గొంపోబడెను. అరెస్టుకమయమున సుమారు వెయ్యిమందిజనముండిరి. స్త్రీలు డాబాలపై ఎక్కి చూచుచుండిరి. బయటకువచ్చుముందర కుమార్తెను పిలిచి పూలదండలిచ్చి శ్రద్ధగా చదువుకొనుమని చెప్పగా, కుమార్తె తండ్రిని ఆరోగ్యము సరిగా చూచుకొనవలెనని కోరెను.

మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు అబ్బాసు అలీగారు సత్యమూర్తిగారిని నేరస్థునిగ నిర్ణయించి ౯ నెలలు విడిశిక్షయును విధించిరి. న్యాయశాస్త్రరీత్యా తాము నేరము చేసితిమని సత్యమూర్తిగారు ఒప్పుకొనిరి.

మైలాపూరు డివిజను ఇనస్పెక్టరు సయ్యదుగారు మొదటిసాక్షిగా విచారింపబడిరి.

సాక్షిని సత్యమూర్తిగారు అడ్డుప్రశ్నలు వేయలేదు.

మేజస్ట్రేటు:—నేరమును మీరు ఒప్పుకొందురా!

సత్యమూర్తి:—నేను నేరముచేయలేదు. ఎందుచేతనందురా నాయొక్క యుపన్యాసము వల్ల యుద్ధప్రయత్నములకు కలుగు ప్రతిరోధముకన్న నన్ను ప్రాసిక్యూషను చేయుటచే కలుగుఫలితము యుద్ధప్రయత్నముల మరింత హెచ్చుగా నిరోధించును.

మేజస్ట్రేటు:—మీరు నేరమును ఒప్పుకొనవిచో, ఇక వెంటనే కేసును ముగింప నిలుపుదు

సత్యమూర్తి:—మీరు అట్లు చెప్పుచుండుట వల్లను, భారతదేశములో ఈ సందర్భమున జరుగుచుండు విచారణలనుబట్టి నేను శాస్త్రరీత్యా (Technically) నేరమును ఒప్పుకొనుచున్నాను.

కోర్టువారడిగినమీదట శ్రీసత్యమూర్తిగారొక వాఙ్మూలము నిచ్చిరి.

నేరస్థుని అనారోగ్యము

తీర్పునిచ్చు సందర్భమున నేరస్థుడేమైన అనారోగ్యముచే బాధపడుచుండెనాయని కోర్టువారడుగగా ఆవిషయము వుందరకు తెలిసియేయున్నదనియు ఇప్పుడు తాము మరలతెలుప అవసరమాయనియు నేరస్థుడడిగెను.

కోర్టువారికాసంగతి తెలుపనిచో, శిక్షకరవ మగునన్నచో తరువాత వారికి కనికరములేదని కోర్టువారిననిలాభములేదని మేజస్ట్రేటుగారనిరి.

నేరస్థుడు తామా విషయమును తెలుపుచో తమకేదో ప్రత్యేక సౌకర్యముకోసము తాము తంటాలు పడుచున్నట్లు తలంపవచ్చుననియు, అట్లు ఇతరులుతలంచుట తనకు కష్టములేదనియు కోర్టువారియందు తమకు విశ్వాసమున్నదనియు తెలిపెను.

కోర్టువారిప్రశ్నకే నేరస్థుడు నమ్మతానము చెప్పుచున్నాడుగాని స్వచ్ఛందముగ చెప్పుకొనుటలేదని మేజస్ట్రేటు ... తనవ్యాధి యము తీరసముగనున్నదనియు, తనకు ఆస్తమా వ్యాధియున్నదనియు నేరస్థుడు తెలిపెను.

మేజస్ట్రేటు తీర్పు

అందుపై తదనంతరము మేజస్ట్రేటుగారు తనకున్న ఆచారోగ్యము నాలోచించి ౯ మాసములుమాత్రమే విడిశిక్షను విధించుచున్నాను. ఆయనచేయుచున్న వుద్యోగము, అంతస్తు, అతని సంఘజీవము, ఆహారమునుపరిగణించి 'ఏ' క్లాసు సిఫార్సు చేయుచున్నాను." అని తీర్పు నిచ్చిరి. సత్యమూర్తిగారు కోర్టువారికి వందనములర్పించి సెలవుగైకొనిరి.

కోర్టువెలుపల పెక్కుమంది జనము మూగియుండిరి.

బెంగుళూరు ఎక్స్ప్రెస్‌లో ౧-౩౦ గంటలకు సత్యమూర్తిగారు రాయవెల్లూరుకు గొంపోబడిరి.

ప్యారీలాల్ గారి ఆదర్శ సత్యాగ్రహము

మహాత్మాగాంధీగారి కార్యదర్శి మహాదేవదేశాయిగారు ఒకప్రకటనలో యిట్లు తెలిపిరి.

వర్ధాజిల్లాలోని గ్రామాలలో ప్యారీలాలుగారి సత్యాగ్రహంలో చాలాగొప్పవిశేషమున్నది. పిఫ్యూటకమీషనరుకు గాంధీజీ లేఖనుబట్టి ఉద్యమమును సంపూర్ణముగా అహింసాయితముగ నుంచుటకువారు ప్రత్యేకజాగ్రతతీసుకొన్నారని తెలియును, ... లేఖలో ఇట్లువ్రాసినారు "అతను [ప్యారీలాల్] ఆంజనేయుడుగా నడుచుచూ తాన అరెస్టుఅగునంతవరకు భోజనము, విశ్రాంతికి తప్ప అట్లేసాగుచుండును. సమయానుకూలముగా ఏదోవుహిందూస్థానీలో గాని, మరాఠీలో కానిఒక కేక వేయును. ఈవుద్యమము సంపూర్ణముగ అహింసాయుతమైనది అల్లరిఅల్లాటాలపై ఆధారపడినది కాదని తెలుపుటకును, పాట్నాలో, లాహోరులో ఇటీవల చూపబడిన క్రమశిక్షణశూన్యత తిరిగి ప్రదర్శింపకూడదని ప్రజలకు హెచ్చరించుటకును ఆ ప్రజలుకోరుచున్న శాసనోల్లంఘనమునుగురించి మాటమాత్రమైనను ప్రజలకు తెలుపుటమానితిని ఈకార్యక్రమమును ఏవిధముగా ప్రకటించవద్దన్న కట్టికట్టడితో సేటుజమ్నాలాల్ బజాజి, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడైన గోపాలరావుగార్లకు మాత్రమే ఈసంగతి తెలిపితిని."

గాంధిజీ ఆజ్ఞలను ప్యారీలాలుగారు అక్షరాలా అనుసరించి, కేకలుమాత్రమే వేసిరి. గ్రామీణులున్ను, వర్ధాలోగుంపులున్ను తనచుట్టుమూగినప్పుడుమాత్రమే వారికి అకేకలనువివరించి తెలుపుచు క్లుప్తముగా ఉపన్యసించిరి. నిర్మాణకార్యక్రమమునకు, సత్యాగ్రహమునకుగల ముఖ్యజీవసంబంధమును గురించి అతడు తెలిపి, నిర్మాణకార్యక్రమమును సాగించండని ప్రజలకువిజ్ఞప్తిచేసెను. గాంధీమహాత్మునిఅనుమతిపొందినందున గ్రామాలలో మూడు సభలలో ఉపన్యసించిరి.

శిక్ష

కోర్టులో తాను నేరస్థుడనని ఒప్పుకొంటూ వాఙ్మూలమిచ్చెను మూడుచోట్లయుద్ధవ్యతిరేకపు కేకలు వేసినందుకు తనమీద మూడు నేరాలు మోపి, నేరస్థుడనినిర్ణయించి ఒక్కొక్క నేరానికి మూడు నెలలు విడిశిక్షవిధింపబడినది. ఈమూడుశిక్షలు ఒకేపర్యాయము కలిసిఅనుభవింపనట్లు విధింపబడినది.

బీహారుసత్యాగ్రహుల రెండవ పట్టిక

పాట్నా, డిసెంబరు ౧౫

బీహారులో సత్యాగ్రహులపట్టిక రెండవది సిద్ధమయిందట రాష్ట్రకాంగ్రెసుసంఘము స్థానికసభ్యులందరూ కలిసి ౫౦౦మంది పేర్లు అందులోవున్నవట. ప్రత్యేకంగా మనిషీద్వారా ఈ పట్టీ గాంధీమహాత్ముని ఆమోదానికి డిసెంబరు ౨౦న బంపబడును. ఈరాష్ట్రంలో సత్యాగ్రహమునందలి రెండోఘట్టం జనవరి ఆదిలో ప్రారంభమగును.

మదరాసులో సత్యాగ్రహ ఖైదీలయెడ ఆదరణ

మదరాసు ప్రభుత్వమువారొక చిన్నప్రకటనలో తమరాష్ట్రమందు సత్యాగ్రహఖైదీలకు పూర్వపు శాసనోల్లంఘనకాలపు సత్యాగ్రహిఖైదీలకు జరిగినకష్టాలకంటె ఎక్కువకష్టాలు జరుగుచున్నవని ఎవరోచేసిన ఒక ఆక్షేపణను డిసెంబరు ౧౧వ తేదిన ఖండించినారు.

ఇప్పటి జైలు నిబంధనలు పదేండ్లక్రిందటకున్నటివేననియు. దానిప్రకారము "ఏ" తరగతి ఖైదీలకియ్యబడు ఆహారముతోపాటు వారలు స్వంత ఖర్చుతో ఎక్కువ చేర్చుకొనవచ్చుననియు, వారల సొంతపక్కలనే వారలు వాడుకొనవచ్చుననియు, జెయిలుగ్రంథాలయంలో వారలు పుస్తకములను, మాసపత్రికలను చదువవచ్చుననియు ప్రభుత్వాధికారులామోదించిన ఇతర వార్తాపత్రికలను, మాసపత్రికలను ఆ ఖైదీలు సొంతఖర్చుతో తెప్పించుకొనవచ్చుననియు ఆ ప్రకటనలో చెప్పబడినది. ప్రతి "ఏ" తరగతి ఖైదీకి ఒక పంచము, ఒక దిండు ఒక నవ్వారు, ఇంకను అవసరములైన యితర వస్తువులు ఇచ్చెదరు.

"బీ" తరగతి ఖైదీలకు "ఏ" తరగతి ఖైదీలకిచ్చే ఆహారాన్నే ఇచ్చెదరు కానిసొంతఖర్చుతో తమకిష్టమైనఆహారాన్ని తెప్పించుకొనరాదు. వారలకు మంచాలను, పరుపులను ప్రభుత్వమువారే ఇచ్చెదరు. పుస్తకాలను, వార్తాపత్రికలను "ఏ" తరగతివారలకిచ్చినట్లె ఇచ్చెదరు. కుర్చీలు మున్నగువాటిని ఇచ్చేవిషయంలో ప్రత్యేకనిబంధనలు లేవు.

"సీ" తరగతి ఖైదీలకు సాధారణ జెయిలు యాజమాన్యప్రకారం జరుగును.

ఢిల్లీలో సత్యాగ్రహ నిషేధము

[illegible]

గాంధీజీ సలహా

మళ్లీతాను తెలుపువరకు ఢిల్లీ రాష్ట్రములో సత్యాగ్రహము ఆపవలసినదనిన్నీ, కేవలం కాంగ్రెసునిర్మాణ కార్యక్రమము శ్రద్ధగా సాగింపవలెననిన్నీ, గాంధీమహాత్ముడు ఢిల్లీరాష్ట్ర కాంగ్రెసుసంఘానికి సలహాఇచ్చెను.

సరిహద్దు రాష్ట్రంలో సత్యాగ్రహం


సరిహద్దురాష్ట్రంలో సత్యాగ్రహుల మొదటి పట్టికను ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు సిద్ధపరచినారు. ఒక్కొక్క కక్షికతులను విచారించి, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, అబ్దుల్లాఖాన్, పీర్ కమాల్ ఖాన్ గారలు వైద్యులచేతఅర్హులని తెలుపబడుటచేత వారలకు సత్యాగ్రహము చేయుటకనుమతినీయలేదు. సర్దారీ ఈశ్వరీసింగు గారికుమార్తె చాలాఅస్వస్థురాలుగా ఉన్నందువలన వారికిని అనుమతీయలేదు. సరిహద్దురాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షుడగు అలీగుల్ ఖాన్ గారికి ఊపిరితిత్తులక్షయవున్నందువల్లను, సరిహద్దు రాష్ట్ర కాంగ్రెసుసంఘకార్యదర్శియగు అబ్దుల్ ఖయూం స్వాతిగారు మొదటిజట్టు సత్యాగ్రహులలోపోవుచుండుటవలన తనసహాయమునకై అలిగుల్ ఖాన్ గారుంట అవసరమని తలచిరి, గఫార్ ఖాన్ గారు అలిగుల్ ఖాన్ గారికి సత్యాగ్రహముచేయుటకు నమమతీయలేదు.

ఇట్లుతయారుచేసిన మొదటిసత్యాగ్రహులజట్టులోనుండి పూర్వముప్రధానిగనుండిన డాక్టర్ ఖాన్ సాహెబుగారును, మరి ౧౫ మంది సత్యాగ్రహులను తామెక్కడ, ఎప్పుడుసత్యాగ్రహముచేయదలచినది తమతమజిల్లాల మేజస్ట్రేటులకు తెలియబరచినారు. వీరలుఉపన్యాసాలీయక, కేవలముయుద్ధప్రతికూలములైన కేకలనుమాత్రము వేసెదరు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు సరిహద్దురాష్ట్రకాంగ్రెసుసంఘసభ్యులనుండి రెండవజట్టు సత్యాగ్రహులపట్టికను నిర్ణయించుచున్నారు.

అంజుమనెవతన్ సత్యాగ్రహోద్దేశ్యము

బెలుచిస్థానములో జాతీయరాజకీయసంస్థయగు "అంజుమనివతన్" యొక్క కార్యసంఘమువారు సిబిలోసమావేశమై సత్యాగ్రహముచేయుటకు గాంధిమహాత్ముని అనుమతినికోరుటకు నిశ్చయించినారు. బెలుచిస్థానరాష్ట్రంలోనిఅన్ని ప్రదేశాలనుండి సత్యాగ్రహులపేర్ల పట్టీనిర్మాయించి అదెవలేదిన మరలసమావేశమై ఆలోచించుటకు ఆసభవారు నిశ్చయించిరి, ఖాన్ అబ్దుల్ సమద్ ఖాన్ గారు గాంధిమహాత్మునితో ఉత్తరప్రత్యుత్తరములనునడుపుచున్నారు. గాంధిగారు ఖాన్ గారిని బెలుచిస్థాన ప్రజలకు అహింసన అలవాటుచేయవలెనని చెప్పినట్లు తెలియుచున్నది.



బహిరంగలేఖ

సనాతనమహాసభ కమిషన్ ఏజంటగు

తిగుళ్ళ విశ్వనాధముకు

మాయీచిన్నపల్లెలో యీమూడు నాలుగుమాసములనుండి బాల్యవివాహనిషేధచర్చ అతితీవ్రముగా జరుగుచున్నది. మాగ్రామములలో నూటికి (౯౯) వంతున అందరు బాల్యవివాహనిషేధశాసనమే తప్పక కావలయునని ఆమోదించినసంగతి సర్వజనవిదితమే. యిక మాకు విరోధపక్షమున నున్నవారు జన్మచే బ్రాహ్మణులనబడు గౌరిభట్ల విఠయ్య, ఆయనతమ్ముడగు పండయ్య బాల్యవివాహమే మనవేదశాస్త్రానుకూలములని విద్యావిహీనులగు కొందరి పౌరులచేబలవంతముగా దొంగసంతకములుబెట్టించుకొనిరి. అప్పుడు మేము మా పౌరులపక్షమున వంగపల్లి నీలకంఠం గారికి ఎవరయినా గుపండితులున్నచో బాల్యవివాహపక్షము ను సమర్థించి శాస్త్రానుకూలముగ నిరూపించుటకై పంపు"మని ఆహ్వానపంపియుంటిమి. యింతవరకు పంపించుచునేయున్నారు. యీ సందర్భమున విఠయ్య, పండయ్యగారలు యీమార్గశీర్ష శుద్ధ పౌర్ణమికి నన్ను యాదగిరిక్షేత్రమునకు రమ్మనికోరిరి. అప్పుడు నేనువారికి "మీరు యేమి తెల్పదని మరియు బాల్యవివాహములను సమర్థించుశక్తి మీకు యేమాత్రము లేదని వ్రాతమూలమున నాకు తెల్పినచో నేను మీరు కోరిన చోటికి రాగలవని"యంటిని. కాని అందుకు వారు ఒప్పుకొనక కమిషన్ ఏజంటును ఏర్పాటుచేసికొనినటుల తెలియుచున్నది. ఇప్పుడు మాదాపురము తిగుళ్ళ విశ్వనాధశాస్త్రియనబడు నీవు యీవిక్రమ సం॥ మార్గశీర్ష శు॥ ౧౦ సోమవారము "సవ్యవాణి" పత్రికసంఖ్య (౯) ద్వారా విఠయ్యగారిపక్షపోషణజేయుచు వారితరఫున కమిషన్ ఏజంటుగా నేర్పాటయ్యి గాభోలు 'శ్రీవయ్యాదీనబంధూ యాదగిరిక్షేత్రమునకు' అనివ్రాసినావు. మా యూరిలో యున్న వారందరు వ్యవహారికులు, తథా పారిశ్రామికులే అయినను, జన్మచే బ్రాహ్మణులనబడు మీవిఠయ్యగారికంటె ఎన్నోరెట్లు ఎక్కువజ్ఞానవంతులే. యిప్పటికైనా యీవిఠయ్య, పండయ్యగారలు కమిషన్ ఏజెంటుగా ఏర్పాటయిన నీవుకూడ గ్రహించినచో యీ నాలుగు అయిదుకోసులదూరములో యున్న మా యీచిన్నపల్లెలకరుదెంచి మీపక్షమును సమర్థించి పురుషార్థమైనది మొనగాడవైనది ఏల తెల్పకూడదు? మా వ్యవహారికులలో మరియు పారిశ్రామికులలో మీయాదగిరిక్షేత్రమునకువచ్చు ప్రతిభాశాలులు మరియు సనాతనులనబడువారికన్న ఒకఅక్షరం ఎక్కువచదువుకున్నవారే యున్నవారు. మేరా ష్ట్రీయవిశ్వవిద్యాలయమునుండి నీవు శాస్త్రిపరీక్షలో ఉత్తీర్ణుడవయితివో కాని నీవు వ్రాసినఅల్పమాటలే నీశాస్త్రప్రవీణతను చాటుచున్నవి. నీవద్ద యింతకంటె ఎక్కువ సాహిత్యమేమిలేదుగదా? నీవు మా గ్రామములకరుదెంచి సనాతనులపక్షపోషణజేసి నీపురుషార్థమును జూపకున్నను ఒకవిషయమును మాత్రము నిరూపించినందులకు నీకుధన్యవాదములు. అదేమిటంటే "మీయూరిలో పండితులెవరున్నారయ్యా? అవును ఉన్నవారందరు వ్యవహారికులు పారిశ్రామికులేకదా?" అనివ్రాసినావు, అవును నిజమే. మాయూరిలో వున్నవారందరము పారిశ్రామికులము వ్యవహారికులమే, ఇకనేను యాదగిరిక్షేత్రమునకు వచ్చుటకన్న పాపమువీ సనాతనమహాసభ కార్యదర్శిగారగు వంగపల్లి నీలకంఠము "సనాతనులందరు యీమార్గశీర్ష ౨౹ తెల రోజున ఫతేమైదానమువద్దయున్న శాసనసభ ప్రక్కన రోడ్డుపైకివచ్చి న్యాయాన్యాయములు విచారించునటుల మొత్తుకొనవలయునని ప్రకటించినారు. కావున సనాతనులమని ధూషిగా చెలియుటకై పిడుకలుకాల్చిన తెల్లనిబూడిద ఒకడోలెలో

వంగపల్లి నీలకంఠంగారూ!

తాము ఈ పత్రికలలో ఈ రాష్ట్రములో గకోటిఅరలక్షల సనాతనులున్నారని వ్రాసినారు. మొత్తంరాష్ట్ర జనసంఖ్య ... అట్టిచో సనాతనుల గణన లేకిగాగా మీరుచేసినారో తెలుపండి. ఈ రాష్ట్రములోని అరలక్షల హరిజనులు మీ సనాతనసోదరులేనా? ఆర్యసమాజీయులు సనాతనులేనా? శూద్రులనబడువారంతా తమద్విజోత్తముల పావనపదసేవకులేనా? మందిమాటయెందుకు, మీకోమట్లలోనైనా అందరునూ సనాతనులని గట్టిగా చెప్పగలుగుతారా?

తాము సనాతనపదనిర్వచనం చాలా బాగా చేసినారు— "పవిత్రమైన ధర్మశాస్త్రాన్ని తమ మతముగా భావించేవారు సనాతనులు— పవిత్రమైన ధర్మశాస్త్రజ్ఞాలను ఏవిధముగానైనాసరే మార్పుచేసే ఆలోచనచేసే ప్రతివ్యక్తియు సనాతనధర్మవిరోధియే" అని తాము నిర్వచించినారు— ఈమధ్యన తాము ధర్మశాస్త్రాలు చదువుకొన్నట్లున్నది— రామశబ్దం కూడా తప్పుపోకుండా అప్పజెప్పుతారన్నమాట— అయితే ఒకచిన్న ప్రశ్న వేస్తాను, జవాబియ్యండి— ధర్మశాస్త్రం అంటే ఏగ్రంథం. దాని పేరుచెప్పండి. తమకు తెలియకుంటే తమపంచాంగం పురోహితునినైనా అడిగి తెలుపండి— తమసహకోటి సనాతనబృందానికి పనికివచ్చే "పవిత్రధర్మశాస్త్రము" పేరు తెలిపినతర్వాత తమను మరికొన్నిప్రశ్నలడుగుదును తమసంఘాన్ని విచారించి జవాబిచ్చేఅవకాశం కూడా కావలసినంత ఇస్తున్నాను—

ఇంకొకచిన్నప్రశ్న తమకువేస్తున్నాను— తామే ప్రకటనలు స్వయంగా స్వబుద్ధితో వ్రాస్తుంటారా లేక వ్రాసేపండితులెవరైనా యుంటే తాము సంతకముమాత్రం పెట్టేవారా? తామే స్వయంగా తమపాండిత్యప్రకర్షతో వ్రాసేవారైతే ఇంకేమున్నది ఇంతలో తమకు అవకాశం దొరికితే బైట చూపించండి. సలంకూడా తామే నిర్ణయించండి— మేమున్నూ ఒకపండితున్ని పంపుతాము, తామున్నూ మాపండితుడున్నూ వాదించి ఏదోఒకతుది నిర్ణయానికివస్తాం— ఏమంటారు ఈఆలోచన బాగుందంటారా లేదా?

ఇట్లు

సత్యసనాతనధర్మి.

బోసికొనిఫతేమైదానముచెంతశాస్త్రాలో మావంగపల్లి నీలకంఠముగారు కూర్చొనిసనాతనులమువచ్చువారందరికి అడ్డబొట్లుబెట్టెనకొంచెశాగరు ... లులగుదురేమోయని దలంచుచున్నాను

ఓయీ మామహేశ్వరశాస్త్రి, ఇదేమిటయ్యా! నీవువ్రాసినగృహరాజ్యము ప్రథభాగములో మీరేఆర్యులని 'మీతో' వాదించువారు ఆ నార్యులని వ్రాసినావు. ఇప్పుడే మీవంగపల్లి నీలకంఠము ఆర్యసమాజమువారి ప్రచారమునకు గుడి కావలదు ఎవరిజాతి ఎవరిమతము, ఎవరిభాషనారే ఉన్నదున్నట్లుగ మద్దంపుమారీసను ... లయునని వ్రాసినా? ఇందులో ఏదినిజమో తెల్పగలరు. మీరేఆర్యులమనట్లయిన మీనీలకంఠముగారి యీగోలయెందులకు ఇక జాతివిషయము వేదములలోపల ఎచ్చటనైన బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రజాతులని వ్రాసియున్నదా. ఉన్నట్లయిన ఏవేదములోని ఏమంత్రములలో యున్నది మాకు పింపగలరు, లేకున్నయీప్రకారము మోసపుభాషలతో ప్రజలను మోసగించుట సమంజసము కాదు తోచుటలేదు.

మీరు ప్రతిదానికి జాతిజాతియని వ్రాయుచున్నారు కానివర్ణనములలో, నిఘంటువులలో జాతియొక్క లక్షణములు ఏమి చెప్పబడియున్నవో దయచేసి మాకుచెప్పగలరు. ఇట్లు,

వీ. యస్. దీనబంధు,

రాయరావుపేట. జమీలసేట,

తా॥ మెడికల్ జిల్లా తాలూకు

ప్రౌఢావివాహమేధర్మము

దివ్యవాణీసంపాదకులైన యప్పయ్యశాస్త్రి వంటి మహర్షివారలకు చెవియొగ్గివిను శిఖామణులకు నాబోటి వాడు చెప్పవలసినదిగాని యీరాకుంట మిదియె ప్రవ్యాపివాహమే శ్రేయోధర్మము.

ప్రౌఢవివాహములు, సనాతనములా?

౧. బ్రాహ్మణజాతిలో యాజ్ఞవల్క్యుడు గార్గియనువివాహమాడినది ప్రౌఢయని తెలియుచున్నది

౨. క్షత్రియులలో, దమయంతి, సీత, చంద్రమతి, సావిత్రి మొదలగువారి వివాహములు ప్రౌఢావివాహములని మనపురాణములుచాటుచున్నవి నేటికిఆచారములలోనున్నవి.

౩ వైశ్యులుకులదేవతయని పూజించు కన్యకాపరమేశ్వరినియుక్తవయస్సులో విష్ణువర్ధనుడు కోరినట్లు తేలుచున్నది, కావున, వైశ్యులకుగూడ ప్రౌఢవివాహమే శ్రేయమని చెప్పవలయును.

౪. శూద్రులకు నాటనుండి నేటివరకు నాకే యాచారము, ప్రౌఢ వివాహములు,

ఇట్లుజరిగినవి, జరుగుచున్నవి, జరుగనున్నవి, యనినాప్రశ్న, దీనికితగుదైన సమాధానము బడయగోరుచున్నాను తమరి వైష్ణవ కంపెనీ కాపు తెలుగుయేజెంట్లు డబ్బుకై యాసించితమరికిష్టమొచ్చినవారలతో వ్రేలిముద్రలువేలకొలది వారిచేత పెట్టించుకొని పంపుకొన్నవికొన్ని, పన్నులుతగ్గించుటకై సరకారుకు దరఖాస్తుపెట్టుచున్నామని రైతుల మోసపుచ్చినవికొన్ని ప్రోగుచేసి నదొంగసంతకములెన్నియున్నను, తమకుజయము లభింపదు శక్తియున్న పదునాలుగు జిల్లాలలో ఉపన్యాసములొసంగుమా, తమకు నేరుజనులు జేరివోట్లుపుచ్చుకొని లెక్కపెట్టుకొన్న యెడల జనముసనాతనులనా? సంస్కర్తలదా? నిజము తెలియగలదు

ప్రజలను మోసపుచ్చుటకేకాని, ప్రభుత్వమును మోసపుచ్చజాలరు ప్రభుత్వము చక్కగా గ్రహించినది ఓసనాతన సోదరులారా! తాము వృథాప్రయాసపడక యూరకుండుటమంచిది. "తాచెడ్డకోతి వనమెల్ల చెరచెనన్నట్లు" సనాతనులను చెప్పకొనెడి ప్రచారకులు చెడినదిగాక, సంస్కర్తలనబడు వేదకాల సనాతన ధర్మపరులను గూడయేల ధర్మవిరుద్ధుల జేయుపాటుపడెదరు. ఇంతటితో దుష్ప్రచారము మాని, యూరకుండెదరుగాక.

హరిజనులకు దేవాలయ ప్రవేశము

హరిజనులకు దేవాలయప్రవేశము కూడదని దివ్యవాణిలో నున్న మిగత సనాతనులచే విని విని విసుగు జెందుచున్నాను. వీరు వేదములయందు యెచ్చటను గానరారు. మనము లెక్కపెట్టు, చాతుర్వర్ణములలోగూడ గానరారు— కావున వీరలు యెప్పుడువచ్చిరి. వీరుయేఋషి సంతానము— వీరు దూషించుటకు కారణము, వీరినిబహిష్కరించుటకు గలయధికారము, తమరునిష్పక్షపాతముగా విమర్శించి తెలుపవలెను. తెలుపకున్న తాము ప్రచారముజేయుచున్న ప్రయత్నము మాని, సంస్కర్తలొనరించు సత్కార్యములకు చేయూతనొసగి ప్రపంచమున హైందవధర్మములు, సత్య, అహింస, ధర్మమునగలుగుతమని నెన్నిచెప్పుటకు తోడ్పడుడు

దేవుడు తోలగుట

హరిజనులకుదేవాలయ ప్రవేశ మొసంగిన దేవుడు తొలగిపోవునని వ్రాయుచుంటిరి. మానవజాతికంతటికి దేవుడువేరువేరుగా నుండెనా? లేకున్న యేదేవుడు మనలను సృజించెనో యట్టి దేవుడు వారినిగూడ సృజించియుండెనా! అట్టితరిహరిజనులు అతనిప్రవేశమైన దేవుడేల తొలగుచు తనకిక ఆత్మయేపరమాత్మయనెడి ధర్మము తెలియదుకాబోలు దేవుడు దయామయుడు, ఆర్తరక్షకుడు, దీనదయాళుడునగు భగవంతుడే తమరుదొలగిపోవుననుట వెర్రితనముగాక మరొకటుండబోదు ఇట్లనాయకప్రజల మోసపుచ్చుట కంటే, యూరకొనుటమేలయని నాప్రార్థన.

ఇట్లు

యేం, దత్తాత్రేయగుప్తాగారు.

శిల్పకొండపేట జాగీర

— —

సరోజినిదేవికి గాంధి ఉపదేశము

సరోజినిదేవి వర్ధాలో గాంధి మహాత్మునితో సంభాషించినది— సరోజినిదేవి మోల సత్యాగ్రహము చేయుటకు గాంధిమహాత్ముడు అనుమతించెను. కొంతకాలము ఆమె బొంబాయిలో గాంధీగారి వసతిలో..., తనఆరోగ్యమును బాగుచేసుకొనవలెను. ఆరోగ్యము బాగుపడుచో సంచారముచేయగలదు, ప్రస్తుతంమట్టుకు ఆమె హైదరాబాదుకువచ్చి కొంతకాలం విశ్రాంతిపొందుమండవలెను

— —

హైదరాబాదు రేడియో

ఆంధ్రులకవకాశ మెంతవరకుగలదు?

నిజాముప్రభుత్వమువారు హైదరాబాదునందు బ్రాడ్ కాస్టింగ్ స్టేషన్ యేర్పాటుచేసి దానాపురెండేండ్లు నిండబోవుచున్నవి, కాని యొక అంధవిద్యాంసునకు తుదకు నిజామాంధ్రునకో ఆవకాశమిచ్చిన పాపమునైనబోలేదా? రేడియో యధికార్లుదీనినిబట్టిహైదరాబాదునందుగల మహమ్మదీయ గొప్పగొప్పగ్రహస్తులకుగాని రేడియోఅధికారులకుగాని సంగీతమందభిరుచిలేదనియెంచరాదు నిజామాంధ్రరాష్ట్రమున ఆంధ్రులకన్న మహమ్మదీయులెక్కుడుగ గాన విద్యనాదరింతురుకాని, కర్నాటక గానమందంత యభిరుచితక్కువ ఇటీవలమట్టుకు కర్నాటక సంగీతరుచి తెలుసుకొనుచున్నారు.యీఫలితము శ్రీశైవశిఖామణి శివానందశాస్త్రిగారి ౯ సంవత్సరములు హైదరాబాదునందు ప్రయత్నపయాసల కోర్చివేలకొలది సభలద్వారా కర్నాటకగాన ప్రాశస్త్యమును ప్రచారమునగలిగినదని చెప్పకతప్పదు, ఐనవేమి, ముల్కీయైయుండియు హిందూస్థానీ కర్నాటక గానములయందసమాన పాండితిసంపాదించి తనలలితవీణాగానామృతమున గొప్పగొప్ప నవాబుల హైదరాబాదునందోలలాడించినశ్రీశివానందశాస్త్రి గారికే హైదరాబాదురేడియోవారు అవకాశమివ్వలేదు, ఆంధ్రునిగ.టచేతనేమో, ౨ లక్షలు తమకుబోధపడే కర్నాటకగానమును తమ యాంధ్రసోదరునివల్ల తమహైదరాబాదు బ్రాడ్ కాస్టుద్వారా విననోచకపోవుట తనదౌర్భాగ్యమని మిన్నకుండుటయేనా! శ్రీనిజాంప్రభువరేణ్యులు కేవలముతన దేశీయుల విజ్ఞానసంపదవృద్ధిబొందించుమార్గముల నిరంతరము నన్వేషించుచునుగుణఖనిగాని పాశ్చాత్య మెరుంగని ధర్మమూర్తియైతే హైలోపము రేడియోయధికారులది ప్రజాప్రీతిపాత్రులైనమన ప్రభువరేణ్యులు ౨ లక్షలఆంధ్రులకు వరంగల్ లో ప్రత్యేక రేడియో స్టేషన్ నిర్మింపయనుమతి గొసగియున్నారు గావునయది కార్యరూపముగాల్పు నిజామాంధ్రలోకము నిర్విఘ్నముగ పాటు పడి తమతమహృదయముల ప్రభుత్వమువారికి జల్లడింతురుగాక.

ఇట్లు

ఓ. కె. యస్. పరిశోధరావు, వరంగల్లు.

రెండవ ఆంధ్ర నాట్యకళా పరిషత్తు

(హైదరాబాదు)

ఈపరిషత్తుయొక్క రెండవసమావేశమయీ సంవత్సరము జరుపవలెనన్న కోరికపై, ఇందుమూలముగా, నాట్యకళాభిమానులకందరికి, దీనివిషయమై తెలియజేయబడుచున్నది.

ఈపరిషత్తుసమావేశము, ప్రతిసంవత్సరము, సకాలములో సక్రమముగా జరుపగలందులకై ఒకపలుకుబడిసంఘము నేర్పాటుచేయుట అవసరమైయున్నది. ఈవిషయమై చర్చించుటకును,ఈ సంవత్సరము పరిషత్తును దిగ్విజయముగా జరుపుటకును, ముందుగా ఒకఆలోచనాసమావేశము జరుగును. గాన యీసమావేశములో పాల్గొనదలచిన, నటకులు, నాట్యకళాభిమానులు, శ్రద్ధగలరు తమరాకనుముందుగా యీక్రిందిచిరునామాకు తెలియజేసేది సమావేశస్థలము సమయం తరువాత తెలియజేయబడును.

ముఖ్యముగా నాటకసమాజములకార్యదర్శులు, యీవిషయమై శ్రద్ధవహింతురుగాక.

వల్లూరుబసవరాజు, రాజుఅండ్ కంపెని

ఆబిదురోడు, హైదరాబాదు,(దక్కన్)

జయపూరు రైతుల పుత్రికలవిక్రయము

సర్కారుపన్నుల

కొరకు

జయపూరు సంస్థానములో పన్ను డబ్బురూపమునగాని, వస్తురూపమునగాని యింతయని నిర్ణయములేదనియు, రకానేదారులు ఎంతఅడిగితే అంతఇవ్వవలసియుండుననియు, అందువల్లపలుమారులు రైతులుపన్నులు చెల్లించుటకొరకు అప్పులపాలై తమచిన్న పుత్రికలను, పుత్రులనుకూడ అమ్మవలసినఅవస్థలుకలుగుచుండుననియు జయపూరురాజ్యప్రజామండలి సంయుక్తకార్యదర్శి శ్రీ టీకారాంపలివాల్ గారు తెల్పుచున్నారు. రైతునకుగాని, రకానేదారునకుగాని, ఇట్టిఅవమాన స్థితివిధించునదియిచ్చుచున్న పరిపాలనవ్యవస్థకుగాని ఇంతకంటె అవమానకరమైనది ఏమైనాఉండగలదా. అనివారు ఆక్షేపణచేసినారు.

పర మతాలలోకి అడవిజాతులవారి మార్పు

అసలు ఆచారాలు హిందువులవే

"మరాటా" అను పత్రికలో భారతదేశపు అడవిజాతులవారందరి ఆచారములను సరిగా పరిశీలించినచో హిందులవేయనితేలుననియు, అట్టివారిని ఇతరజాతులవారలు తమలోచేర్చుకొనుచుండుటవలన ౨ కోట్ల ౫౦ లక్షలమంది అడవిజాతులవారలకుగాను ౧౯౩౧ సం॥ పు జనాభాలెక్కలలో ౫౫ లక్షలమందిమాత్రమే హిందూమతస్థులుగా లెక్కకువచ్చిరనియు విమర్శచేయబడినది భిల్లులు, గోండులు, సంథాలులు, కదిరులు, ఊరాపూనులు, ముండులు, లషీలు అనువారలు అడవిజాతులవారు ౨౦ లక్షలమంది భిల్లులనుండి ౨౦౦౦౦ మంది ముసల్మానులలో చేర్చుకొనబడిరి. క్రైస్తవులు ౨లక్షలమంది ఊరాపూనులను ౫౦ వేలమందులను, ఉంగోల లషీలనుచేర్చుకొనినారు ఈ విధంగాఇట్లు పరమతాలకుపోవువారి సంఖ్యహెచ్చుచు హిందువులసంఖ్య తగ్గుచున్నది.

సంతోషిగారు:- మీరుతప్పు

సిగరెట్టు త్రాగుచున్నారు

"చార్ మినార్ స్పెషల్సు"

వాడండి

విచారవంతుడు:- నాకుబాధ ఏమిటంటే

ఎప్పుడూ విచారముగాయుంటాను!

చార్మినార్ స్పెషల్సు సిగరెట్టు ఒకటి మీరు త్రాగినవెంటనే, విచారము మాయమై ఉత్సాహము కల్గును. ఇందులో వర్జీనియా పొగాకుండుటవల్ల, వాటిచల్లని సాదాపొగవలన మీకు మంచిశక్తిగల్గి, ఆరోగ్యముగల్గును. చార్మినార్ స్పెషల్సు నే మీఆరోగ్యముకొరకు వాడుడు.

చార్మినార్ స్పెషలు

Saba and Co

శ్రీవైష్ణవహోటల్ - హైదరాబాదు

ఇదివరలో చాలకాలమునుండి గౌలీగూడెము చమన్ ఎక్స్ రోడ్డుపై యున్న ఈవసతిగృహము విక్రమసం॥ర పుష్యశుద్ధ తే ౧-౮-౫౦ ఫసలీనుండి గోల్ బంగ్లా సదరుఅమీనుకి చేరికి సమీపమున ౮౫౫౭ నెంబరు ఇంటిలోనికి మార్చుచున్నాము. ఫలాహారములు, భోజనము, నివాసగదులు, మొదలగుసౌకర్యములు పెంపొందించి, రేట్లుతగ్గించి అందరికి అనుకూలముగ నుండునట్లు చేయబడినది. ఒకసారి దయచేసి పరీక్షించినచో ఎల్లప్పుడును ఈహోటలుకే రాగలరని నిశ్చయముగా చెప్పగలము.

కంద్వాళ నరసింహాచార్యులు

(ప్రొప్రైటర్)

మృత్యుముఖమునుండి మరలించినది

మా ప్రత్యేకౌషధములతో అతి జయప్రదముగా చికిత్స చేయబడిన అనేకవేల కేసులలో ఇది ఒకటి.



బాగా ముదిరిపోయిన స్థితిలో ఉన్న లివరు స్ప్లీను కేసులు అనేక వేలు మా వద్దకు చికిత్సకు వచ్చినవి. అకృశించిపోయిన పిల్లలకు 'లివర్ క్యూర్' వాడినతరువాత నూతన జీవితము ప్రారంభమైనది.

డాక్టరులు 'ఇది లివరు వ్యాధి' అని నిర్ణయించిన వెంటనేగాని, లివరు వ్యాధి లక్షణములున్నట్లు తామే గ్రహించిన వెంటనేగాని తల్లిదండ్రులు స్వయముగాగాని, పోస్టుద్వారాగాని మాతో సంప్రదించవలెనని సలహా ఇచ్చుచున్నాము.

Jammi Venkataramanayya & Sons

వివరములను తెలుపు పుస్తకము కోరిన వెంటనే ఉచితముగా పంపబడును.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

8, కాలై వీధి, మైలాపూరు, మద్రాసు

టెలిఫోను నెం. 8139 పో. బా. నెం. 608

టెలిగ్రాం: 'లివర్ క్యూర్' మద్రాసు

వ్యాధి ఆరంభస్థితి, ముదిరిన స్థితిలోకూడా ప్రత్యేకౌషధములు ఈయబడును

TeJ2

లార్డులోధియన్ గారి మరణము

అమెరికాలో బ్రిటిషురాయబారియగు లార్డులోథియన్ గారు పోయిన నవంబరులోనే ఇంగ్లాండుకువచ్చిపోయి అమెరికాకుచేరియుండిరి. అక్కడివారు బ్రిటనుకు అమెరికానుండి యుద్ధ సహాయార్థము అప్పుకొరకై యత్నించుచుండిరి ఇంతలోనే వారి మరణవార్త వచ్చినది అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రధాననగరమగు వాషింగ్టనులో బ్రిటిషురాయబార కార్యాలయమందద్దే వారు ౧౨వతేదిన ఒకవిధమైన రక్త కల్మష వ్యాధి (యురేమిక్ పాయిజనింగ్)వల్ల మరణించిరి మరణించునప్పటికి వారికి ౫౮ సంవత్సరముల వయస్సు. వారిని ఈరాయబారి ఉద్యోగంలో ౧౯౩౯ ఏప్రిలులో నియోగించియుండిరి లోథియన్ గారికి డిసంబరు ౧౧వ తేదినాడే శరీరము బాగులేక బాల్టిమూరులో జరుగవలసిన ఉపన్యాసము నిచ్చుటకు పోలేకపోయిరి.

గాంధీమహాత్మునికి సుభాసు బోసు సవాలు

శరత్ బోసుపై చర్యకు ప్రతిక్రియ సూచన

కలకత్తా, డిసంబరు 10 — కాంగ్రెసు ఉన్నతాధికారులు తమ ప్రస్తుత విధానమునే సాగించేటట్లయితే, బెంగాలులోనే గాక, యావద్భారతదేశములోను ఈసారి ఎన్నికలలో నూటికి నూరుపాళ్లు పోటీలుండునని సుభాసుచంద్రబోసుగారు ఒక ప్రకటన చేసినారు బెంగాలు కాంగ్రెసుపార్లమెంటరీ నాయకుడైన శరత్చంద్రబోసుగారిపై కాంగ్రెసుఉన్నతాధికారులు తీసుకొన్న క్రమశిక్షణచర్యవల్ల కలిగినపరిస్థితి గురించి ఆప్రకటన చేయబడినది.

బెంగాలు అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులందరును రాజీనామా యిచ్చి యీప్రశ్నపై తిరిగి ఎన్నికకు నిలవవలెనని సవాలు చేసినారు. రద్దయిన బెంగాలురాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు నియమింపబోవు అభ్యర్థులకు ఎదురుగా వర్కింగుకమిటీ వారి అభ్యర్థులనునిలబెట్టి ఎన్నికలలో పోటీచేయించవలసిందని సుభాసుబోసుగారు గాంధీమహాత్మునికి సవాలు చేసినారు

బాల, వృద్ధ వివాహ నిషేధము

భరతపూర్ లో వివాహశాసనము

భరతపూర్ డిసంబరు ౧౦. ౪౫ సంవత్సరముల వయస్సుకు మించిన పురుషులు ౧౫ సంవత్సరముల వయస్సుకు లోబడియున్న బాలికలను పెండ్లియాడరాదని భరతపూరుసంస్థాన దర్బారువారు ఇప్పుడేఒక చట్టమును చేసినారు

బాలురకు ౧౬ లేక ౧౭ఏండ్లవయస్సు పూర్వము వివాహము చేయరాదని కూడా ఒకయేర్పాటుచేసినారు.

కేంద్రసలహాసంఘము వారిసూచన ప్రకారము ఈయేర్పాటు జరిగినవి- ఆసంఘములో చాలమంది అనర్థకారులే.

శ్రద్ధానంద బలిదాన జయంతి

అఖిలభారత స్వామీ శ్రద్ధానంద స్మారకసంఘము విజ్ఞప్తి

ఢిల్లీలోని అఖిల భారత స్వామిశ్రద్ధానంద స్మారకసంఘ కార్యదర్శులగు లాలా నారాయణదత్తుగారును, పండిత ధర్మవీర వేదాలంకారుగారును ఈడిసంబరు ౨౩వతేదిన భారతదేశమంతటను గల "శ్రద్ధానందబలిదానజయంతి"ని జరుపవలెననియు, ఆసందర్భమున ఊరేగింపులు, సభలలో శ్రీస్వామివారి గుణకీర్తనము చేయవలెననియు విజ్ఞప్తిచేసినారు.

శ్రద్ధానందస్వామి గారి గొప్పతనమునువివరించుచు వారలు ఆస్వామిగారు విద్యకొరకును, సంఘసంస్కారముకొరకును, హిందూ సంఘటన కొరకును ఎక్కువకృషి చేసియుండిరనియు, అస్పృశ్యతానిర్మూలనకొరకు నిరంతరముపాటుపడిరనియు, హిందూముసల్మానుల ఐకమత్యమునకై కృషిచేయుచు దుర్బలులుగా నున్న హిందువులలో ఈఐకమత్యము కుదురదనితలచి శుద్ధిని తప్పక నడపటకొరకును హిందూసంఘటన కొరకై ఎక్కువశ్రద్ధవహించిరనియు తెలిపినారు

జర్మనీపై బ్రిటిషు విమానాలు

బ్రిటిషు విమానాలు డిసెంబరు ౯ వ తేదిరాత్రులందు జర్మనీపై ౧౦ గంటలసేపు, జర్మనులాక్రమించిన దేశాలపైన కూడ ఎగిరినవి. ౯వ తేది రాత్రి బెర్లినులో విమానాల కార్ఖానామీదను లోహకార్ఖానాలమీదను, సామాగ్రియమ మీదను, బూలోనులో డాకులమీదను బాంబులువేసెను. ఒక బ్రిటిషువిమానముతిరిగిరాలేదు. ౧౦వ తేదిరాత్రి జర్మనీలో రైల్వేజంక్షనులపైనను, యెలక్ట్రిక్ స్టేషనులమీదను, విమానాశ్రయాలమీదను నదుల రేవులమీదను బాంబులువేసెను. ఒకజర్మను విమానము క్రిందకూల్చబడెను. ౧౧వ తేదిరాత్రి అనేకవిమానాశ్రయాలు, యెలక్ట్రిక్ స్టేషనులు, రైల్వేప్రదేశాలు బ్రిటిషుబాంబులకు గురియయ్యెను. ఒక బ్రిటిషువిమానము నష్టమయ్యెను.

రోజుకు ౨౨ కోట్లరూ.

బ్రిటన్ యుద్ధవ్యయం

లండను, డిసంబరు౧౧

బ్రిటను గతవారము యుద్ధానికై రోజూ ౧౬౦ లక్షలపౌనులు ఖర్చుపెట్టినదని ప్రకటించబడినది- అనగా రోజుకు ౨౨కోట్ల రూపాయలు వారము మొత్తానికి ౧౧కోట్లపౌనులుఖర్చుఅయినవి.

ప్రభుత్వం వారి దయాధర్మం

ఉస్మానాబాదులో సంతలగిరి అనేగ్రామంకలదు. అది జైనులకు తీర్థస్థలం- జైనులను ఆకర్షించే నిమిత్తం హైదరాబాదు ప్రభుత్వం వారు నీటివసతిబాగా కల్పించినారు. జైనులు అహింసాపరులు కావునవారిభావాలకనుగుణ్యంగా పిట్టలకు జంతువులకు శరణాలయం ప్రభుత్వంవారు స్థాపించినారు. నీటివసతికిగాను ౫౦౦౦ రూపాయీలు వ్యయము చేయనున్నారు.

డాక్టర్
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి
(బెజవాడ) వారి

ఆరోగ్యసుధ

సమస్త నెరసవాయి వ్యాధులవలనను, ... వలన కలిగిన ... పసార్వ ...

సుమారు 1 నెలకు 1 తులము రు 4 ఆ.

స్త్రీసుధ

(స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులను ... సంతానము లేని ... ముగలుగువారికి దివ్యముగ పనిచేయును 1 నెలకు 1 తులము రు 3 ఆ.

సర్వసుధ

ముష్టిమైథునము, అధిక స్త్రీ సంభోగము మొదలగువానివలన కలిగిన నపుంసకత్వము ... హీనం మొదలగువానిని నశింపజేసి ... వీర్యవృద్ధి ... కలిగించును

1 నెలకు 60 మాత్రలు రు 10-0-0

స్టాకిస్టు -
మధిర - ... రామగోవిందం
ఖమ్మంమెట్టు - ... రామకృష్ణయ్య సన్సు,
వరంగల్లు ... లింగయ్యగారు
సికింద్రాబాదు - సి.మూల్ చెందు అండ్ కో, స్టేషన్ రోడ్
హైదరాబాదు ... అండ్ కో,
కుమార ... ట్రేడింగ్ ...,
వరంగల్.

కోరింతదగ్గు (ఖాలీఖాస్)

కుటుంబములకు ఆధారభూతులైన పిల్లలను వేలకొలదిగా ప్రతి సంవత్సరము యీ భయంకరరోగము "కోరింతదగ్గు" తనపొట్టను బెట్టుకొనుచున్నది. ఆ బాధలనుండి రక్షించి ప్రాణదానము చేయుటకు కనిపెట్టబడినది.

"స్టాక్సువారి హూపింగ్ కాఫ్ స్పెసిఫిక్"

మందు ప్రారంభించిన ౩వ దినమునను బాధలను నివృత్తిజేసి, రాత్రులందు సుఖనిద్ర పిల్లలకు గల్గజేయును- ఆరోగ్యము బలముగనిచ్చును. ౩ మాసములచికిత్స అక్కరలేదు.

స్టాకిస్టులు:
- సీమూల్ చెంద్ అండ్ కంపెనీ, సికింద్రాబాదు
- కింగ్ అండుకంపెని, హైదరాబాదు
- రవ్వా లింగయ్యగారు, వరంగల్
- కావేటిబాలయ్య అండుసన్సు ఖమ్మం
- ప్రేమ్ రోజ్ బైరాంజీ, క్రొత్తగూడెం

భాగ్యవంతులు గండు

నిజాంరాష్ట్రమున ప్రకటింపబడు ఏకైక వ్యవసాయసంచిక

హైదరాబాదు ఫార్మర్

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూభాషలలో కలిసి ప్రకటింపబడును

దీనికి చందాదారులై

వ్యవసాయాభివృద్ధికి, పైరులకు కల్గు చీడలు, పురుగుల బాధలనుండి రక్షించుకొనుమార్గముల తెలుసుకొనుడు. ఎక్కువధనమును సంపాదించుటకు ఎట్టివ్యవసాయపద్ధతుల నవలంబింపవలెనో ఎట్టివిత్తనము లుపయోగింపవలయునో తెలుసుకొనుడు

హైదరాబాదు ఫార్మరు

తమకు యీవిషయముల నన్నింటిని విశదపరచగలదు

యీవిషయ పరిజ్ఞానము తమకు ఐశ్వర్యము చేకూర్చును

సంవత్సరముచందా హాలీరు 3/- మాత్రమే వి.పి.చార్జిలువేరు. ఎసోసియేషను సభ్యులకు యీ సంచిక ఉచితము సభ్యత్వచందా సంవత్సరమునకు రు 5/- మాత్రమే.

యీరోజే యీక్రింది విలాసమునకు వ్రాయుడు-

గౌరవకార్యదర్శి,

హైదరాబాదు ఫార్మింగ్ ఎసోసియేషన్

ను.ఘ.వ. నిజాంప్రభుత్వ వ్యవసాయశాఖ, సైఫాబాదు, హైదరాబాదు-ద.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనువారికై

సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినచో ... యిత్తురు

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు ... మొత్తములో ప్రతి ... ముందుగా చెల్లింపవలయును రు 100 లకు ... దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలకు ప్రతినెల ... గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును మిగత మొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలలో ... చెల్లింపవలయును.

(4) బాండు విలువ పూర్తిచేయుటకై చెల్లింపబడిన ... మొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డీయిచ్చెదరు

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత బాండు ...

(6) బాండుమొత్తము పూర్తిగా చెల్లించనియెడల ... 2 1/2 వడ్డీ ... తేదినుండి సరియైనవడ్డీ చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును ... బ్యాంకు ... దానిని మార్కెటురేటు ప్రకారము ... దానిపైయింకా చెల్లింపవలసినపైకమును పట్టుకొని మిగత పైకము ...

హైదరాబాదు-దక్కన్ }
28—8—40 }   కె. జె., ఏకాజీ

దినపత్రిక అవసరము

ఈశ్వర్సు గనోక్వెల్

సెగవ్యాధివలన యింతకాలము అనవసరముగ బాధపడియుండవలసిన పనిలేదు "గనోక్వెల్" 24 గంటలలో రక్తములోనున్న క్రిమినిచంపి వ్యాధిని అరికట్టును సకలమందులను వాడినను సెగ నుత్పత్తించు క్రిమినిపోగొట్టు శక్తిలేనిమందువలన ఉపయోగము లేదు గనోక్వెల్ యందు 900/0 క్రిమిసంహారక శక్తి కలదు దీనినిసేవించినవెంటనే మంటతగ్గి వ్రణమునుండి చీముపట్టుటనిలచి ఎక్కువసుఖమునిచ్చును. ఇతరౌషధములకు లొంగనికేసులలో సహితము ఇది కుదుర్చును. ఎంత కఠినమైన దైనను స్త్రీలకైనను, పురుషులకైనను గనోక్వెల్ తప్పక గుణమిచ్చును బుజువైనదగాన ఈశ్వర్సు గనోక్వెల్ మాత్రమే కొనుడు   సీసా 1కి హాలీ 2—8—0

ఈశ్వర ఫార్మసి, 171 గోవిందప్ప నాయకన్ వీధి మద్రాసు.

బ్రాంచీలు { ఈశ్వర ఫార్మసి, 3168 కింగ్స్ వే, సికింద్రాబాద్.
ఈశ్వర ఫార్మసి, ... పేట, వరంగల్

గనోరియాబాధలనుండి రక్షించుకొనవలయునన్న

ట్రేడ్ మార్కు

జాండు గనోరికి క్యూర్

వాడుడు.

చాలకాలమునుండియున్న గనోరియా, దానివలనకలుగు యితరవ్యాధులనుండి అతిశీఘ్రముగా స్వస్థతకలుగజేయు దివ్యౌషధము యీరోజే పరీక్షించుడి

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.

నైజాంరాష్ట్రపు ఏజంట్లు

డి. జె, పారిఖ్ అండుకో, సికింద్రాబాదు.

దికింగ్స్ వే హిందూహోటల్

టెలిఫోన్ నెం 7269   టెలిగ్రాం "కంగ్వానికో" సికింద్రాబాదు

తాము సికింద్రాబాదుకు దయచేసినప్పుడు నూతనపద్ధతులు గల్గిన

దికింగ్స్ వే హిందూహోటల్

లో బసచేయుడు

రైల్వే స్టేషనుకు, గవర్నమెంటు పోస్టాఫీసుకు, రేసుకోర్సుకు, వివిధములైన సినిమాలకు సమీపమునందేగాక ముఖ్య వ్యాపారస్థలమునందున్నది ధారాళముగా గాలి, వెలుతురు గల్గిన గదులు నూతనములైన ఎలక్ట్రిక్ మరియు శానిటరీ ఫిటింగులు, గల్గియున్నవి.

రుచికరమైన అత్యుత్తమభోజనము-సౌఖ్యమైన వసతి చక్కనిపరిచర్య

శాకాహారులకు ప్రత్యేకముగా బ్రాహ్మణవంట

నూతన పరికరములతో "బిల్లియర్డ్ సెలూన్" గలదు.

ఉపాహార విందులకు, వివాహములకు ఒహు జాగ్రత్తతో సకాలమునకు తయారుచేసి జరుపగలము తృప్తినందిన గ్రాహకులే మాకు ప్రకటన నాగరికమగు స్వచ్ఛ అన్ని రకములవారికి తృప్తికరముగా సేవచేయగల్గిన హోటలు సికింద్రాబాదులో యిది ఒక్కటే

ప్రొప్రైటర్
ఆర్. పి. గంగ్వాని కంపెనీ

సంవత్సరము వెంగా
[illegible]
సం॥చందా
పాతపత్రికలు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions
Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 **Hyderabad-Dn.** **Thursday 19 December 1940** **Number 63**

హైదరాబాదు శాసన సభ

సర్ అక్బర్ హైదరీగారి ఉపన్యాసము

హైదరాబాదు(దక్కను) ౧౭-౧౨-౧౯౪౦

నేడు హైదరాబాదు శాసన సభా భవనము ప్రేక్షకులచేత క్రిక్కిరిసియుండెను, ప్రొద్దున ౧౧గంటలకు శాసనసభా సభ్యులు పగిడీలతోను నడుముపట్టీ షేర్వానీలతోను కొందరు సూట్లపై దస్తారులు నడుముపటీలతోను వచ్చిరి, పత్రికా ప్రతినిధులు కొందరు మొగలాయివేషం అనగా షేర్వానీ, లాగు, బూటు, నడుముపట్టీ, దస్తారులలోకూడను వేషంతోను కొందరు సూట్లలోను విచ్చేసిరి

ప్రభుత్వసభాధ్యక్షులైన నవాబ్ సర్ అక్బరు హైదర్ నవాజ్ జంగు బహదరుగారు ౧౦ గంటలకు సభాప్రారంభము చేయుచు ఈక్రింది విధముగా ఉపన్యసించిరి

ఈసంవత్సరం కాలపరిస్థితులు మేలుగా ఉన్నవి. కొన్ని జిల్లాలలో మాత్రము ఇంకను సరియైనపంటలులేవు. ఇదివరలో కరీంనగరు ఆదిలాబాదులోను యితరజిల్లాలలోను పన్నులు అప్పుడల (బరాయిందాలు) ౧౦ లక్షలకరకు [illegible] లక్షలు తావు కాలపు పనులపై వ్యయము చేయుబడెను ఇంకను ౧౨ లక్షలు వ్యయముచేయుచున్నాము. డిండీ ఆనకట్టవిషయములో [illegible] లక్షలు ఖర్చుఅగునని గత సంవత్సరం చెప్పియుంటిని ౧౩౫౦ ఫసలీలో అది పూర్తికాగలదు ఎలదిదూలోని సింగభూపాలెం కట్టయున్ను రాయచూరులోని బోయెస్ సుర్వే కట్టయున్ను పూర్తియైనవి ఈయేడు నల్లగొండలో వర్షాధిక్యంచేత వెంకటాపుల చెరువులు గండ్లుపడెను అవన్ని రిపేరు ఆయినవి ఇట్టిపనులపైన [illegible] లక్షల రూపాయిలు వ్యయమైనవి

విద్యుత్తుకై ఒకబోర్డు ఏర్పాటై [illegible] సులద్వారా నగరానికి జిల్లాలకు [illegible] ౭౦ మైళ్ల క్రొత్తరోడ్డువేయబడెను దానికగాను [illegible] లక్షలుపట్టినవి [illegible] లక్షలు పట్టింది మొత్తం [illegible] రోడ్డుఉన్నది నాలుగు డీసెల్ బండ్లు నడుచుచున్నవి జిల్లాలలో వైర్లెస్ ఏర్పాట్లు జరుగుచున్నవి ప్రభుత్వసంబంధము సరియైనవార్తా విమ్ముటకు సంకాభాషలలో ఒకపత్రిక ప్రకటింపనున్నాము, ప్రాథమికవిద్యలో ముందు [illegible] ఏండ్లలో [illegible] ఎక్కువచేస్తాము క్రొత్తసికింద్రాబాదీవిధానం అమలులోపెట్టబడెను స్త్రీలకు వైద్యపరీక్ష యిచ్చినవారికి [illegible] ఏర్పాట్లు చేసినాము గుడ్డి చెవిటివారికి ఒక్కొర్పాటునవి వృత్తివిద్య [illegible] కలర్గాను ఎదు మనరాష్ట్రంలోనే సిద్ధం చెయించుచున్నాము చలిజ్వరాలనివారణ [illegible] జరుగుచున్నది

స్థానికస్వపరిపాలనం ఇంతలో ప్రవేశపెట్టబడును వరంగల్ లో రోడ్డు విశాలముచేయబడినది శ్రీ బిరాదుయువరాజుగారు ఇటీవల నేదాని ప్రారంభోత్సవము చేసిరి ౧౨లక్షలు పెట్టి వరంగల్ లో త్రాగుమంచినీటివసతి కల్పింపనైనది మునిసిపాలిటీలకు ప్రభుత్వమువారు ద్రవ్యమిచ్చి సాయపడుచున్నారు ఈ విధమైనసాయం ఇండియాలో ఎచ్చటను లేదు. ఇంతవరకు [illegible] జిల్లాలలో త్రాగునీటివసతి కల్పించినాము తక్కినవాటికిన్ని [illegible] లక్షలుపెట్టి వ్యవస్థచేయుచున్నాము రాయచూరు గుల్బర్గాజిల్లాలలో నారిపుండు పేరు లేకుండాపాయమైంది ఇచ్చట [illegible] బావులు త్రవ్వినారు. ఉస్మానాబాదులో ముందు మూడేండ్లలో ౧౩౭౦ బావులు త్రవ్వనున్నారు భూమిగిరవు బెంకు శాసనమునకు ప్రభువుగారి అంగీకారమైంది అందుకై [illegible] లక్షలు ప్రభుత్వంవారిచ్చుచున్నారు ఒక స్టేట్ బెంకుకూడా ఏర్పాటగును మన అవసరాలనుబట్టి సైన్య సంఖ్య ఎక్కువ చేయబడుచున్నది. మోమినాబాదులో మరొక సైన్యకేంద్రము స్థాపిపబడినది యుద్ధసహాయానికి మనం బాగా తోడ్పడుచున్నాము [illegible]

అంతర్వర్ణవివాహము

విశ్వబ్రాహ్మణకులోద్భవులగు మ॥రా॥శ్రీ॥ రామంతపురం కృష్ణయ్యాచారిగారి ద్వితీయపుత్రుండగు రాఘవాచారిగారికిని, శ్రీవత్సగోత్రులగు ఋషివంశసంభూతులగు మ॥రా॥శ్రీ॥ శాటికొండ యల్లయ్యగారి చతుర్థపుత్రికయగు చి॥సౌ॥ శ్రీమతి రేణుకాదేవికిన్ని సికింద్రాబాదు గరము వలి కుమ్మరగూడలో [illegible] గల గృహమునందు మార్గశిరశుద్ధ దశమి సోమవారం ([illegible]) నాటిసాయంత్రం [illegible] గంటలకు స్వయంవరవివాహముజరిగినది వరునివయస్సు దాదాపు ౨౧ ఏండ్లు, వధువువయస్సు దాదాపు ౧౫ ఏండ్లు,

మైసూరు కాంగ్రెసు విజయము

భాష్యంగారు దానిమహత్వము వివరించుట

మైసూరు పురపాలక సంఘము యెన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులందరివిజయము నగురించి అభినందించుటకేర్పాటు చేయబడినసభలో డిసంబరు [illegible] వతేదిన మైసూరునందు కె-టి- భాష్యం గారుపన్యసించుచు, ప్రజలఎన్నికలకై నిర్ణయించిన స్థానాలన్నిటికిని కాంగ్రెసుఅభ్యర్థులు ఎన్నుకోనబడుట చారిత్రిక ప్రసిద్ధముగనుండగలదనిచెప్పిరి మైసూరుకాంగ్రెసుచరిత్రను వ్రాయు సమయములో ఈఎన్నికలలో కాంగ్రెసువిజయము సువర్ణాక్షరములలో లభించదగినదనిచెప్పిరి ఇపుడు కాంగ్రెసు,ప్రజలయొక్క తనవిధిని గ్రహించినదనియు ప్రజల కుసేవచేసి ప్రజలుతనయందుంచిన విశ్వాసమును సార్థకం చేసికొనగలదనియు చెప్పిరి

ఈవిజయము ప్రభుత్వమువారు గమనించి ఇకమీదగపూర్వమువలె చీటికిమాటికి కాంగ్రెసును జనులాపేక్షించుటలేదని చెప్పవీలులేకుండ పోయినదని భాష్యంగారుచెప్పిరి ప్రభుత్వమువారు ఇకమీదకాంగ్రెసుపై అసహనభావమునీడ దేశసేవయందు కాంగ్రెసుసహకారమును కలిగియుండవలసినసమయమువచ్చినది ఘనతవహించిన మహారాజుగారి [illegible] బాధ్యతాయుతప్రభుత్వము నేర్పరచవలెనని భాష్యంగారు చెప్పిరి

[illegible] గారుపన్యసించుచు తాను [illegible] గాంధిమహాత్ముని మైసూరునకు ఆహ్వానించగా,మహాత్ముడు మైసూరులో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనము ప్రజలు [illegible] సేవ [illegible] తాను రాగలనని [illegible] చెప్పిరి ఇప్పటిఎన్నికలలో [illegible] కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు [illegible] చెప్పిరి.

[illegible] ప్రభుత్వము [illegible] లక్షల [illegible] ఇచ్చినారు. [illegible] ప్రజల [illegible]

విభూతి

హైదరాబాదు(దక్కను), బహిమనా [illegible] శైవులు వాడుకొనునట్టి విభూతిపైన యిదివరలో సుంకము తీసుకొనుచుండిరి ఇకముందు తీసుకోరని ప్రకటింపబడినది

భరోసా

ఈటాకీ హైదరాబాదు నిషాత్ సినిమాహలులో ౧౯ డిసెంబరునుండి ప్రదర్శింపబడుచున్నది, ఇదికొత్తకథ విషాదంత నాటకము హృదయానిక్కి చాలపరితాపం కలిగించేఅట్టికథ. ఈటాకీని మినర్వావారు (ప్రకోర్ వు సిద్ధముచేసినవారు) సిద్ధముచేసినారు ఇందు చంద్రమోహనుగారు ప్రధానపాత్రధరించుతురు, సర్దారుఅక్తార్ శీలా, మాయాదేవి ఈముగ్గురు అత్యద్భుతంగా తమపాత్ర నిర్వహణమునుగావించినారు ఒకనాటికిటితప్పుకై తర్వాతపరితాపము, నలుగురి ఆత్మహత్య, ఉభయవంశనాశనము ఇదంతయు సంభవించును. ఈటాకీ చాలాయోగ్యంగా ఉన్నది ప్రతివాడును చూడదగినది దీనితోకూడా హైదరాబాదులో సిపాయిలను సిద్ధంచేయువిధానమునుగూడ చూపుచున్నారు.

శ్రీకృష్ణ గ్రంథాలయము

ఉచిత పఠనశాల, పాకజయిలువీధి.

సికింద్రాబాదు

పంద్రెండవ వార్షికోత్సవ సమావేశము

ఈవిక్రమసం॥ మార్గశిరబ॥ సప్తమి, అష్టమలు సరియగు డిశంబరు ౨౧,౨౨ శని, ఆదివారములయందు సాయంత్రము ౬-౩౦లనుండి గ్రంథాలయమునందు, ద్వాదశ వార్షికోత్సవసమావేశము జరుపబడును శ్రీ సురవరము ప్రతాపరెడ్డి గారు, బి-ఏ-బి-ఎల్, అధ్యక్షత వహింతురు, శ్రీ ముగ్గంటి సీతారామయ్యగారును, శ్రీ ఇల్లెందుల సీతారామరావుగారును శ్రీ రామానుజాచారిగారును, శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవిగారును ఉపన్యసింతురు-

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn, Editor S. Prathapa Reddy B. A B.L;